జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | సోమవారం 7 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 212 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# ప్రజల మాటకు విలువ ఇచ్చాడు

పాలనతో శ్రీరాముడు ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటి చెప్పాడు

ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు

సుగుణాభిరాముని చరిత్రను ఈ సందర్భంగా మననం చేసుకుందాం



ప్రజాజ్యోతి అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచంద్రుడు. పాలకుడు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శనీయుడుగా ఉండాలని తన పాలన ద్వారా తెలియజేసిన సుగుణాభిరాముని చరిత్రను ఈ సందర్భంగా మననం చేసుకుందాం. వాడవాడలా జరిగే నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించాలని కోరుకుంటున్నాను. ఆ సీతారాముల దయతో మీ ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ మరోసారి అందరికీ పండుగ శుభాకాంక్షలు పేర్కొన్నారు.



## కూటమిలో కుంపట్లు

ఎమ్మెల్సీ నాగబాబు పర్యటన.. టీడీపీ శ్రేణులపై కేసులు

ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం, చిన్న జగ్గంపేటలో టీడీపీ కార్యకర్తలు జనసేనకు వ్యతిరేకంగా నినాదాలు

పలు అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఆహ్వానించడం లేదంటూ ఆయన అభిమానులు,టీడీపీ శ్రేణులు ఆందోళన

తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని టీడీపీ కార్యకర్తలపై జనసేన నేత మొయిళ్ళ నాగబాబు పోలీసులకు ఫిర్యాదు

ప్రజాజ్యోతి కాకినాడ

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఎమెల్సీ నాగబాబు పర్యటన కూటమిలో కుంపట్లు రాజేస్తోంది. పిఠాపురంలో వరుస పర్యటనలు చేస్తున్న నాగబాబును టీడీపీ శ్రేణులు అడుగడునా అడ్డుకుంటున్నారు. ఈ తరుణంలో పిఠాపురంలో టీడీపీ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. శనివారం ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం, చిన్న జగ్గంపేటలో టీడీపీ కార్యకర్తలు జనసేనకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పలు అభివృద్ధి - మిగతా 3లో

## లక్షలాదిమంది విశ్వాసం పొందిన ఘనత 'బీజేపీ'ది

- బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పిన 'పవన్ కల్యాణ్'
- మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి దూరదృష్టి గల నాయకుల నేతృత్వంలో బీజేపీ ప్రయాణం ప్రారంభమైందని వెల్లడి
- జాతీయ సేవ ప్రాతిపదికన రూపుదిద్దుకున్న ఒక ఆదర్శం, దేశవ్యాప్తంగా కోట్లాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందింది



ప్రజాజ్యోతి, అమరావతి

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందిందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కితాబిచ్చారు. బీజేపీ46వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. బీజేపీ నేతలకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి దూరదృష్టి గల నాయకుల నేతృత్వంలో బీజేపీ ప్రయాణం ప్రారంభమైందని వెల్లడించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధమైన ప్రత్యామ్నాయాన్ని - మిగతా 3లో



## కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక

- బీజేపీ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని
- దేశ పురోగతికి, 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం
- దేశ ప్రజలు తమ పార్టీ సుపరిపాలన అజెండాను చూస్తున్నారు
- ఇటీవలి సంవత్సరాల్లో మేం సాధించిన విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోంది
- లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో విజయాలు సాధించాం

## ఒక్క అమరావతి రాజధానికే రూ.62వేల కోట్ల అప్పులా?

అప్పులపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలి.

వక్ఫ్ బిల్లుపై వైసీపీ సరే...టీడీపీ వైఖరేంటి?

పురంధేశ్వరి, పవన్ వ్యాఖ్యలు అర్థరహితం

విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



ప్రజాజ్యోతి విజయవాడ

దేశంలోని మతసంస్థలన్నిటిపైనా బీజేపీ పెత్తనం చెలాయించేందుకే ఈ రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్లును ముందుకు తెచ్చిందని, భవిష్యత్‌లో క్రైస్తవ ఆస్తులపైనా కన్నేసిందని, దేవాలయ భూములపైనా నిఘా ఉంచిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. బీజేపీతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని, బీజేపీ మతోన్మాద, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై పెద్దఎత్తున ఆందోళనలకు సీపీఐ సిద్ధమైందన్నారు. ఈ నెల 13వ తేదీన విజయవాడలో సదస్సు జరగనుందని, దానికి ప్రముఖ నాయకులు హాజరవుతారని ఆయన వెల్లడించారు. విజయవాడ దాసరిభవన్‌లో ఆదివారం రామకృష్ణ విలేకరుల సమావేశాన్ని - మిగతా 3లో

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు..



- స్టాలిన్‌కు మోదీ కౌంటర్
- కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోంది
- గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చాం
- రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచాం"
- "తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ



- ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ ప్రతిపాదించారు
- గత ఏడాది సెప్టెంబర్‌లో సీతారాం ఏచూరి మృతి అనంతరం ఆ పదవి ఖాళీగా ఉంది.
- నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నిక
- మైనారిటీ కమ్యూనిటీ నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేత బేబీనే కావడం విశేషం.

# యూకే డాక్టర్‌నని చెప్పి.. ఏడుగురి ప్రాణాలు తీశాడు..!

**భోపాల్:** యూకే రిటర్న్డ్ డాక్టర్ పేరుతో ఓ వ్యక్తి ఆడిన నాటకం.. ఏడుగురి ప్రాణాలు తీసింది. కార్డియాలజీ స్పెషలిస్టునని 'ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి మధ్యప్రదేశ్ లోని దామోహ్ జిల్లాలో ఒక ఆస్పత్రిలో జాయినయ్యాడు. ఇక అంతే స్పెషలిస్టు కదా అని .. మేజర్ ఆపరేషన్లను అతనికే అప్పగించింది ఆ ఆస్పత్రి యాజమాన్యం. అంతే అతను ఆపరేషన్లు చేసిన వారిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడంతో అసలు విషయం బయటపడింది. అతను యూకే డాక్టర్ కాదని, కార్డియాలజిస్ట్ అంతకన్నా కాదనే విషయం వెలుగుచూసింది. దీనిపై జాతీయ మానవ హక్కుల సంఘంగా తీవ్రంగా స్పందించింది. డాక్టర్ ఎన్ జాన్ కెన్ పేరుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో జాయిన్ అయ్యాడు ఓ డాక్టర్. యూకేకు చెందిన కార్డియలాజిస్ట్ నని, దానికి సంబంధించిన డాక్యుమెంట్లన్నీ చూపించడంతో అతన్ని డాక్టర్ గా అపాయింట్ చేసుకున్నారు. ఇక అంతే వరుస పెట్టి ఆపరేషన్లు చేసేస్తున్నాడు. హార్ట్ కు సంబంధించిన ప్రాబ్లమ్ అయితే ఇక ఆపరేషన్ అంటున్నాడు. ఆ ఆస్పత్రికి ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భవా స్కీమ్ కు కూడా ఉండటంతో పేషెంట్లు కూడా ఆపరేషన్ కు సరే అంటున్నారు. ఇలా 15 ఆపరేషన్లు చేయగా, 7 గురు చనిపోయారు. దాంతో దీనిపై ఆరా తీయగా అతను ఫేక్ డాకర్ట్ అనే విషయం తెలిసింది. ఈ విషయాన్ని దామోహ్ చైల్డ్ వెల్ఫే కమిటీ అధ్యక్షుడు దీపక్ తివారీ వెలుగులోకి తేవడంతో ఆ డాక్టర్ అసలు కథ




బయటపడింది. ఒక నెలలోనే అతను చూసిన ఏడుగురు మృతి చెందడంతో పెద్ద ఎత్తున కలకలం రేగింది.

ఫేక్ డాక్టర్ పై విచారణకు ఆదేశించాం

ఒక డాక్టర్ గా ఆస్పత్రిలో జాయిన్ అయి ఏడుగురు ప్రాణాలు పోవడానికి కారణమైన సదరు ఫేక్ డాక్టర్ పై విచారణ జరుగుతోందని జాతీయ మానవ హక్కుల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు తమకు ఫిర్యాదు అందిందని, ఏడుగురి ప్రాణాలు పోవడానికి కారణమైన డాక్టర్ వ్యవహారం మా దృష్టికి వచ్చింది. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవా స్కీమ్ కింద ఆపరేషన్ చేసి ఆ నిధుల్ని కూడా దుర్వినియోగం చేశాడు' అని ఎన్ హెచ్ ఆర్సీ సభ్యుడు ప్రియాంక్ కనూన్ గో పేర్కొన్నారు.

# సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ

**మదురై:** సీపీఎం నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు. మూడేళ్లకు ఒకసారి జరిగే సీపీఎం మహాసభలు తమిళనాడులోని మదురైలో ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆయనను పార్టీ కొత్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ ప్రతిపాదించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో సీతారాం ఏచూరి మృతి అనంతరం ఆ పదవి ఖాళీగా ఉంది. తాత్కాలికంగా కారత్ ఆ పదవిని నిర్వహిస్తూ వచ్చారు. మైనారిటీ కమ్యూనిటీ నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేత బేబీనే కావడం విశేషం. కొల్లాం జిల్లా ప్రక్కులాంలో జన్మించిన బీఏ బేబీ (70) కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)తో ప్రారంభించి ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడు అయ్యారు. ఆ తర్వాత పార్టీ యూత్ వింగ్ డీవైఎఫ్ఐలో పనిచేశారు. 1986 నుంచి 1998 వరకూ సీపీఎం రాజ్యసభ సభ్యుడిగా ఆయన సేవలందించారు. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థులను, యువతను సమీకరించి జైలుశిక్ష కూడా అనుభవించారు. 2006లో కేరళలోని కుందర నుంచి తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. 2006 నుంచి 2011 వరకూ వీఎస్ అచ్యుతానంద్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా



పనిచేశారు. 2011లో తిరిగి కుందర నియోజకవర్గం నుంచే తిరిగి గెలుపొందారు. 2012 నుంచి సీపీఎం పొలిట్ బ్యూరోలో కొనసాగుతున్నారు. కాగా, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కొల్లాం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

# కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక..

దేశంలోని ప్రజలందరూ బీజేపీ సుపరిపాలనను చూస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల పార్టీ సాధించిన అనేక చారిత్రాత్మక విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. బీజేపీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. దేశ పురోగతికి, 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని ప్రధాని చెప్పారు. కార్యకర్తలే తమ పార్టీకి వెన్నెముకని, వారి శక్తి, ఉత్సాహం ప్రేరణాదాయకమని ప్రధాని మోదీ అన్నారు. కొన్ని దశాబ్దాలుగా పార్టీ బలోపేతం కోసం తమ జీవితాలను అంకితం చేసినవారి సేవలు మరువలేనివని చెప్పారు. దేశ ప్రజలు తమ పార్టీ సుపరిపాలన అజెండాను చూస్తున్నారని, ఇటీవలి సంవత్సరాల్లో మేం



సాధించిన విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో విజయాలు సాధించామన్నారు. సమాజ సర్వతోముఖాభివృద్ధి దిశగా తమ ప్రభుత్వాలు సేవ చేస్తుంటాయని ప్రధాని ట్వీట్ చేశారు. కాగా బీజేపీని 1980లలో స్థాపించారు. 1984లో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలను మాత్రమే గెలుచుకుంది. అయితే ఆ తర్వాత అటల్ బిహారీ వాజ్‌పేయీ, ఎల్‌కే అద్వానీల నాయకత్వంలో అంచెలంచెలుగా ఎదిగింది. ఆ విధంగా 1990లలో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చింది. అనంతరం 2014 నుంచి ప్రధాని మోదీ నేతృత్వంలో వరుసగా మూడోసారి కేంద్రంలో కొలువుదీరింది. కాగా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి అమిత్ షా సైతం శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మీ లక్ష్యం ఏమిటో ప్రతీరోజూ ప్రభుత్వం చెబుతుందా?'

**న్యూఢిల్లీ:** భారత్ కు చెందిన స్టార్టప్ కంపెనీలను ఉద్దేశించి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు బోట్ సహ వ్యవస్థాపకుడు అమన్ గుప్తా మద్దతు పలికారు. పీయూష్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తును దుమారం చెలరేగగా, అమన్ గుప్తా మాత్రం ఆయన వ్యాఖ్యలను సమర్థించారు. పీయూష్ చేసిన వ్యాఖ్యల్లో తనకు తప్పు ఏమీ కనిపించలేదంటూ ట్వీట్ చేశారు అమన్ గుప్తా. పీయూష్ చెప్పిన దానికి వక్రార్థాలు సృష్టించాల్సిన అవసరం లేదన్నారు. ఆయన మాట్లాడిన మొత్తం స్పీచ్ తాను విన్నానని, అందులో తప్పులు వెతకాల్సిన పని లేదన్నారు అమన్ గుప్తా. 'స్టార్టప్ ఫౌండర్లకు మీ లక్ష్యం పెద్దదిగా ఉండాలని ప్రతీరోజూ గవర్నమెంట్ చెప్పలేదు. నేను అక్కడ ఉన్నాను. నేను ఆయన ప్రసంగం మొత్తం విన్నాను. ఆయనేమీ కంపెనీల వ్యవస్థాపలకు వ్యతిరేకం కాదు. మనపై నమ్మకం ఉంది కాబట్టే కొన్ని మంచి విషయాలు చెప్పారు. భారత్ ఇంకా మరింత వేగంగా ముందుకెళ్లాలనేది ఆయన ఉద్దేశం. మన లక్ష్యాలు ఉన్నతంగా ఉన్నప్పుడే వాటిని సాధించడానికి కృషి చేస్తామనేది ఆయన చెప్పిందాంట్లో నాకు అర్థమైంది' అంటూ అమన్ గుప్తా పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గోయల్ మాట్లాడుతూ.. దేశంలోని పలు స్టార్టప్ కంపెనీలు ఫుడ్



డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా దృష్టి సారించాయి. కానీ చైనాలోని స్టార్టప్‌లు మాత్రం ఇందుకు భిన్నమైన రంగాలను ఎంచుకుంటున్నాయని చెప్పారు. కానీ, మనం ఐస్‌క్రీం, చిప్స్ అమ్మడం దగ్గరే ఉన్నాం. ఇక్కడే మనం ఆగిపోకూడదు. డెలివరీ బాయ్స్/గర్ల్స్‌గానే మిగిలిపోదామా? అదే భారత్ లక్ష్యమా..? అది స్టార్టప్‌ల ఉద్దేశం కాదు కదా" అని అన్నారు. అయితే.. భారత్‌లో స్టార్టప్‌లను తక్కువ చేయొద్దంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తడంతో కాంగ్రెస్ పార్టీ ఓ పోస్ట్ చేసింది. ఈ క్రమంలోనే భారత్ లోని పలు స్టార్టప్ కంపెనీలు కూడా పీయూష్ గోయల్ వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ తరుణంలో బోట్ సహ వ్యవస్థాపకుడు పీయూష్ కు మద్దతుగా నిలవడం విశేషం.

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు



**రామేశ్వరం:** కొంతమందికి కారణం లేకుండానే ఎప్పుడూ ఏడ్చే అలవాటు ఉంటుందంటూ తమిళనాడు సీఎం స్టాలిన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. త్రిభాషా విధానంపై స్టాలిన్ వ్యాఖ్యలకు మోదీ కౌంటర్ ఇస్తూ.. తమిళ నాయకులు నాకు లేఖలు రాస్తుంటారు. ఒక్కరు కూడా మ్రాతభాష తమిళంలో సంతకం చేయరు. తమిళ భాషను గౌరవించండి.. తమిళంలో సంతకం చేయండి. చాలా రాష్ట్రాల్లో మ్రాతభాషలో వైద్య విద్యా బోధన జరుగుతోంది. తమిళనాడులోనూ తమిళంలో వైద్య విద్యను అందించాలి. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించాం. రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచాం" అని మోదీ చెప్పారు. "తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. 2014 నుంచి అధికంగా తమిళనాడుకు ఇచ్చాం. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన భారత్‌లో తమిళనాడు పాత్ర చాలా గొప్పదన్న మోదీ.. ఈ రాష్ట్రం ఎంత బలంగా ఉంటే మన దేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ అన్నారు.

## 131 రోజుల తర్వాత.. నిరాహార దీక్ష విరమించిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్



**చండీగఢ్:** పంజాబ్‌కు చెందిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్వాల్ 131 రోజుల తర్వాత నిరాహార దీక్షను విరమించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను కోరారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై చట్టపరమైన హామీ, ఇతర రైతు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం చర్యల కోసం గత ఏడాది నవంబర్ 26న జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. అయితే ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో రైతు సంఘాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరాహార దీక్ష ముగించాలని రైతుల సమావేశంలో కోరారు. ఈ నేపథ్యంలో శనివారం హాస్పిటల్ నుంచి ఇంటికి చేరుకున్న జగ్జీత్ సింగ్ దల్వాల్, రైతుల విన్నపం మేరకు ఆమరణ నిరాహార దీక్షను ఆదివారం ముగించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను ఆయన కోరారు. మరోవైపు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కూడా నిరాహార దీక్షను విరమించాలని జగ్జీత్ సింగ్ దల్వాల్‌ను శనివారం కోరారు. రైతుల డిమాండ్లపై రైతు సంఘాల ప్రతినిధులతో మే 4న కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని బిట్టు హామీ ఇచ్చారు. 'మీ ఆరోగ్యం చాలా ముఖ్యం. పంజాబ్ ప్రజలకు మీ జీవితం విలువైనది. రైతులు, రైతు కూలీల పోరాటానికి మీ నాయకత్వం ఎల్లప్పుడూ అవసరం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ప్రధాని పంబన్ కార్యక్రమానికి సీఎం స్టాలిన్ గైర్హాజరు.. డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని డిమాండ్



**చెన్నై:** తమిళనాడులోని రామేశ్వరంలో కొత్తగా నిర్మించిన పంబన్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొన్న ఈ కార్యక్రమానికి సీఎం ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. అయితే న్యాయమైన డీలిమిటేషన్‌పై ప్రధాని హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం ఒక కార్యక్రమంలో సీఎం స్టాలిన్ మాట్లాడారు. ప్రతిపాదిత డీలిమిటేషన్ కసరత్తుపై తమిళనాడు ప్రజలు భయాందోళనలు చెందుతున్నారని తెలిపారు. కాగా, తమిళనాడు ప్రజల భయాలను పోగొట్టేందుకు ప్రధాని మోదీ హామీ ఇవ్వాలని ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. 'తమిళ గడ్డపై నిలబడి, ప్రధాని స్పష్టమైన హామీ ఇవ్వాలి. తమిళనాడుతో సహా జనాభా పెరుగుదలను విజయవంతంగా నియంత్రించిన ఇతర రాష్ట్రాలకు రాబోయే డీలిమిటేషన్ కసరత్తులో ఎలాంటి జరిమానా విధించకూడదు. పార్లమెంటు సీట్లలో రాష్ట్రాల వాటా చెక్కుచెదరకుండా చూడాలి. న్యాయమైన డీలిమిటేషన్ విధానంపై పార్లమెంట్‌లో తీర్మానం చేయాలి' అని అన్నారు. ప్రధాని మోదీ దీని గురించి బహిరంగంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఒక్క అమరావతి రాజధానికే

# రూ.62వేల కోట్ల అప్పులా..?

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేసినప్పటికీ.. పట్టు విడవకుండా, ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు నిర్ణయంచాయని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం ఏ మత సంస్థకైనా సరే..తమ వ్యవహారాలను వారే స్వయంగా వ్యవహరించుకునేలా స్వేచ్ఛ కల్పించగా...దానికి విరుద్ధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..పెత్తనం చేయడానికి, అన్యమతస్తులను అందులో భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అది..అంతటితోనే ఆగబోదనీ, ఖచ్చితంగా క్రైస్తవ ఆలయాలపైన, ఆస్తులపైన, మత వ్యవహారాలపైన దాడులు చేస్తారని, ఇదే ధోరణితో ముందుకు పోతారని, దేవాలయ భూములపైనా ఇదే కార్యక్రమాలు చేపడతారని ఆ రోజే కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ చెప్పాయని గుర్తుచేశారు. లోక్‌సభ, రాజ్యసభలో ఈ బిల్లు పాసైన వెంటనే..ఆరెస్సెస్ నిర్వహించే ఆర్గనైజర్ పత్రికలో...'ప్రభుత్వ ఆస్తుల తర్వాత దేశంలో కేథలిక్ చర్చ్‌లకు చెందిన 7కోట్ల హెక్టార్ల భూమి.. బ్రిటీష్ వారి ద్వారా లీజుకు వచ్చాయని, అత్యధిక భూములు వక్ఫ్ ఆస్తులు కాదనీ, కేథలిక్ భూములనీ రాసిందన్నారు. దీని ఆధారంగా తర్వాత అడుగు..క్రైస్తవ భూముల స్వాధీనానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత సంస్థల వ్యవహారంలో జోక్యం చేసుకోవడానికి వారు కృతనిశ్చయంతో ముందుకు పోతున్నారని మండిపడ్డారు.

### మైనార్టీల మనోభావాలు దెబ్బతీసేలా పురంధీశ్వరి వ్యాఖ్యలు..

వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లును..ఎవరూ చేయలేకపోయారని, అది ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే చేయగలిగారని, వాటితోపాటు త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామాలయమంటూ బీజేపీ అధ్యక్షురాలు పురంధీశ్వరి చేసిన వ్యాఖ్యలు..మైనార్టీ మతస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని రామకృష్ణ తూర్పారబట్టారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లల్లో దేశానికిగానీ, కనీసం ఒక్క హిందువులకుగానీ మేలు చేసిన అంశమేమిటో చెప్పాలంటూ ఆమెను సూటిగా రామకృష్ణ ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ప్రస్తావించిన అంశాల్లో ఒక్కటైనా చేశారా?, రైతుల సంక్షేమం కోసం ఏం చేశారని నిలదీశారు. ఈ మోదీ పరిపాలనలో లక్షా 474మంది రైతులు, కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, దానిపై మీ దగ్గర జవాబేదీనీ ప్రశ్నించారు. పెరిగిన ధరలు తగ్గించలేకపోయారని, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల హామీ అటకెక్కిందని, విదేశాల్లో ఉండే బ్లాక్‌మనీని వెనక్కి రప్పిస్తామని చెప్పి..తుదకు వారితో లాలూచీ పడుతున్నారని మండిపడ్డారు. వక్ఫ్ బిల్లుకు వైసీపీ ఎంపీలు లోక్‌సభలో వ్యతిరేకంగాను, రాజ్యసభలో అనుకూలంగాను చేశారంటూ పురంధేశ్వరి వ్యంగ్యంగా మాట్లాడటాన్ని తప్పుపట్టారు. బీజేపీ నేతలు..వైసీపీ ఎంపీలతో మాట్లాడటంతోనే ఈ రకంగా




వైసీపీతో లోపాయికారిక ఒప్పందాలు పెట్టుకుని..మళ్లీ దీనిపై పురంధేశ్వరి మీడియా ముఖంగా వ్యాఖ్యానించడం అర్థరహితమని ఖండిరచారు. పురంధేశ్వరి బీజేపీ స్టాండ్ చెప్పగా..అసలు టీడీపీ స్టాండ్ ఏమిటనేదీ అర్థం కావడంలేదన్నారు. వైసీపీ లోక్‌సభలో వ్యతిరేకంగాను, రాజ్యసభలో అనుకూలంగాను ఓటేసిందని, దీంతో ముస్లింలకు ద్రోహం చేసిందంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారన్నారు. కనీసం లోక్‌సభలోనైనా వైసీపీ వ్యతిరేకించగా... టీడీపీ లోక్‌సభలోను, రాజ్యసభలోను వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటేశారని, అది ముస్లింలకు ద్రోహం చేసినట్లు కాదా? అనేదీ వారు గుర్తెరగాలన్నారు. పవన్ కల్యాణ్..పేద ముస్లింల అభివృద్ధి కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు వ్యాఖ్యానించారని, పవన్‌కు స్క్రిప్టు రాసిన వారు..ఈ విషయాన్ని కనిపెట్టాడని, ఆయన్ని అభినందించాలంటూ ఎద్దేవా చేశారు.

### ఏపీ అప్పులపాల్జేసిన చంద్రబాబు

అమరావతి రాజధాని 'స్వయం సమృద్ధి రాజధాని, దానంతట అదే అభివృద్ధి చెందుతుందని అబద్దాలు ప్రచారం చేసి..ఇప్పుడు రూ.62వేల కోట్లు అప్పులు తెస్తున్నారంటే..దీనిపై ఖచ్చితంగా చర్చించాలని, ఈ అప్పులపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్షంతో సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ తరపున రామకృష్ణ డిమాండ్ చేశారు. నాడు చంద్రబాబు అధికారంలో లేనప్పుడేమో..రాష్ట్రాన్ని వైఎస్ జగన్ అప్పులపాల్జేశారని, రాష్ట్రం శ్రీలంకలా తయారవుతుందని ప్రచారం చేశారని రామకృష్ణ గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన..పది నెలల్లో మీరు చేస్తున్నదేమిటి?, అసలు మీ ట్రాక్ రికార్డు ఏమిటని ప్రశ్నించారు. ఏప్రిల్ 1వ తేదీన ఆర్థిక సంవత్సరం ప్రారంభం కాగా, 3వ తేదీన కల్లా రూ.5,760 కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గత ఆర్థిక సంవత్సరమంతా రూ.90 వేల కోట్ల వరకు అప్పులు చేశారని, బడ్జెట్టు సైతం అప్పులమయమేనని వివరించారు. ఏపీఐఐసీ, మార్క్‌ఫెడ్, ఆంధ్రప్రదేశ్ మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్, ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్..అన్ని కార్పొరేషన్ల పేరుతో బడ్జెటేతర అప్పులు తెచ్చి..మొత్తం రాష్ట్రాన్ని అప్పులపాల్జేస్తున్నారని మండిపడ్డారు. నాడు వైఎస్ జగన్ ప్రభుత్వం కంటే..చంద్రబాబు వేగంగా అప్పులు చేస్తున్నారని తూర్పారబట్టారు. అప్పులు చేయడమే సింగిల్ అజెండాగా పెట్టుకున్నారని, ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. అమరావతి రాజధాని పేరుతో ఇప్పటివరకు హడ్కో 11వేల కోట్లు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, ప్రపంచ బ్యాంకు నుంచి రూ.15వేల కోట్లు, తాజాగా జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ సంస్థతో రూ.5వేల కోట్లు అప్పులు...ఇలా మొత్తంగా రూ.31వేల కోట్లు తెస్తున్నారన్నారు. ఇవి చాలవనే రీతిలో ఇటీవల సీఎం చంద్రబాబు నివాసంలో జరిగిన ఏపీ సీఆర్డీఏ సమావేశంలో..మొత్తం రూ.62 వేల కోట్లకుగాను రాజధాని పనులకు టెండర్లు పిలిచినందును మరో రూ.31వేల కోట్ల అప్పులు తేవాలని నిర్ణయించడాన్ని రామకృష్ణ తప్పుపట్టారు. ఒక్క అమరావతి రాజధాని కోసమే రూ.62వేలకోట్ల అప్పులు తెస్తున్నారని, ఇలా అప్పులు తేవడం ప్రపంచంలో ఎక్కడైనా జరిగిందేమో..నాకైతే తెలియదని, దీన్ని ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలని రామకృష్ణ ధ్వజమెత్తారు. నాడు అమరావతి రాజధానికి గ్రాంట్ ఇస్తామనే రీతిలో కేంద్ర ప్రభుత్వం చెప్పిందనీ, పురంధేశ్వరీ మాట్లాడారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు

# అనిల్ యాదవ్ గాయబ్

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఎక్కడా..? వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా ఉన్న నేత ఎప్పుడెందుకు సైలెంట్ అయ్యారు. పార్టీకి దూరంగా ఉంటున్నారా.. క్యాడర్‌కి కటీఫ్ చెప్పేశారా. నో పాలిటిక్స్.. ఓన్లీ బిజినెస్ అంటూ అనిల్ తిరుగుతున్నారనే గాపిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. పార్టీలో నెంబర్-2 గా వ్యవహరించిన వారు సైతం పక్కకు తప్పుకున్నారు. ఇదే క్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎక్కడ అనే క్వశ్చన్ ఏపీ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది.మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అంటే ఫైర్ బ్రాండ్. ఆయన అధికారంలో ఉన్నప్పుడు మైక్ పట్టుకుంటే అంతే సంగతీ.. ఆయన అగ్రెసివ్‌నెస్‌కి సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఎవరైనా తమ పార్టీ అధినేత జగన్‌ను విమర్శిస్తే.. అనిల్‌కుమార్ యాదవ్ మైకాసురుడైపోయేవాడు. అనిల్ వరుస కౌంటర్లతో రాజకీయాన్ని హీటు పుట్టించేవారు. కానీ ఇప్పుడు అనిల్ అడ్రెస్ కూడా తెలియడం లేదనే గాసిప్స్ నెల్లూరు పాలిటిక్స్‌లోచక్కర్లు కొడుతున్నాయి.వైసీపీ అధినేత జగన్‌కు వీర విధేయుడుగా పేరు తెచ్చుకున్న అనిల్ కుమార్ యాదవ్.. అనూహ్యంగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. కార్పొరేటర్‌గా ఉన్న తన బాబాయ్ చనిపోవడంతో ఆ స్థానానికి జరిగిన బైఎలెక్షన్‌లో పోటీ చేసి విజయం సాధించారు అనిల్. ఆ తర్వాత 2009లో ఎమ్మెల్యేగా పోటీ



చేసి ఓడిపోయారు. 2014, 2019లలో వైసీపీ నుంచి నెల్లూరు సిటీ తరపున నెగ్గిన అనిల్ కుమార్ తన ఫైర్ బ్రాండ్ ఇమేజ్ తోనే పార్టీలో పలుకుబడి సాధించారు. ఆయన 2014 నుంచి 2019 మధ్య అసెంబ్లీ లోపలా బయటా వైసీపీ తరపున గట్టిగానే వాయిస్ వినిపించారు. ఇక 2019లో ఆయనకు జగన్ మార్క్ సామాజిక సమీకరణలతో మంత్రి పదవి దక్కింది. అనిల్ కుమార్ యాదవ్ బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో కొందరు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలు దూరంగా ఉండేవారు. దీంతో రెడ్ల ఎమ్మెల్యేలు, అనిల్ మధ్య గ్యాప్ పెరిగింది. దీంతో జిల్లాకు చెందిన పలువురు నేతలు ఆయనకు దూరమయ్యారు. మూడేళ్ల తర్వాత అనిల్ కుమార్ స్థానంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి మంత్రి పదవి దక్కింది. అప్పటి నుంచి జిల్లాలో పార్టీ నేతలు.. అనిల్‌కు మధ్య అంతరం మరింత తీవ్రమైందిఈ సమయంలో జిల్లాలో తెల్లరాయి తవ్వకాలు.. అమ్మకాలకు సంబంధించి అనిల్‌కు బాధ్యతలు అప్పగించడంపై వైసీపీ నేతలు? పార్టీ అధిష్టానం దగ్గర తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారట. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు సిటీ నుంచి తప్పించి నరసరావుపేటకు షిఫ్ట్ చేశారు. దీంతో అనిల్‌ను జిల్లా నుంచి పంపించేశామని?అప్పట్లో కొందరు వైసీపీ నేతలు పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. అప్పుడు అయిష్టంగానే అనిల్ ఎంపీగా పోటీ చేసినట్లు ప్రచారం ఉంది. అందుకే ఓడిపోవడంతో పొలిటికల్ గా సైలెంట్ అయినట్లు నెల్లూరులో గుసగుసలు వినిపిస్తుంటాయి.అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేటకు షిఫ్ట్ అయినా.. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ సీటును మాత్రం తన అనుచరుడైన ఖలీల్ అహ్మద్ ఇప్పించుకున్నారు. ఈ నిర్ణయంపై అప్పటి వైసీపీ నేత? వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆ తర్వాత అనిల్ ఓడిపోవడం, వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోవడంతో ఆయన సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆయన ప్లేస్‌లో నెల్లూరు సిటీ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది పార్టీ హైకమాండ్. అనిల్ కుమార్ యాదవ్ టచ్‌లోకి రాకపోవడంతో ఆయన వర్గీయులంతా ఇప్పుడు చంద్రశేఖర్ రెడ్డితోనే ఉంటున్నారు.

## కూటమిలో కుంపట్లు

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఆహ్వానించడం లేదంటూ ఆయన అభిమానులు,టీడీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ తరుణంలో తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని టీడీపీ కార్యకర్తలపై జనసేన నేత మొయిళ్ళ నాగబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే సంఘటనలో తమ విధులకు ఆటంకం కల్పించారని టీడీపీ కార్యకర్తలపై పిఠాపురం అడిషనల్ ఎస్సై జానీ భాష మరో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులపై గొల్లప్రోలు పోలీసులు వేరు వేరుగా కేసులు నమోదు చేశారు. అంతకుముందు పిఠాపురంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్సీ నాగబాబు రాగా.. టీడీపీ, జనసేన కార్యకర్తలు బలాబలాలు ప్రదర్శించుకున్నారు. జై వర్మ, జై టీడీపీ అంటూ తెలుగుదేశం కార్యకర్తలు నినాదాలు చేయగా.. ప్రతిగా జై జనసేన, జై పవన్ అంటూ జనసైనికులు నినాదాలు చేశారు. సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు వర్మకు ఆహ్వానం లేదంటూ టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ తరుణంలో టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయడంతో పిఠాపురం కూటమిలో నాగబాబు పర్యటన కుంపట్లు రాజేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## లక్షలాదిమంది విశ్వాసం పొందిన ఘనత 'బీజేపీ'ది..

-మొదటిపేజీ తరువాయి

అందించాలనే లక్ష్యంతో ఈ పార్టీ ఏర్పడిందని తెలిపారు. జాతీయ సేవ ప్రాతిపదికన రూపుదిద్దుకున్న ఒక ఆదర్శం, దేశవ్యాప్తంగా కోట్లాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. నేడు జేపీ నడ్డా నాయకత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్ షా వ్యూహాత్మక ముందు చూపుతో, బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది.కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ శుభ సందర్భంలో, బీజేపీ జాతీయ నాయకత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి, దేశ నిర్మాణానికి అంకితమైన కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

## సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

**విశాఖపట్టణం :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ -ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి.ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

## ట్రంప్ దెబ్బకు రొయ్యలు ఫట్

**ఏలూరు :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అమెరికాకు మనదేశం నుంచి కొన్ని కోట్ల రూపాయల సముద్ర ఆహారం ఎగుమతి అవుతుంది. ట్రంప్ వీటిపై కూడా 27.83 శాతం సుంకాలు అమలు చేసే అవకాశం ఉంది.దీంతో అమెరికాలో రొయ్యల ధర పెరుగుతుంది. మనదేశం నుంచి వాటి ఎగుమతులు తగ్గే అవకాశం ఉండడంతో ఇక్కడ రొయ్యల ధరలు తగ్గుతాయి. దీంతో రొయ్యల వ్యాపారంలో ఉన్న వారి ఆదాయం తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో దీని ప్రభావం అప్పుడే పడింది. ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో రొయ్యల ధర రూ.40కి దిగజారింది. మనదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే మాంస ఉత్పత్తుల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి అత్యధికంగా 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు.ఇక్కడ ప్రతి ఏడాది 4 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అందులో ఏకంగా, 3.5 లక్షల టన్నులు విదేశాలకు ఎగుమతి చేస్తారు. అమెరికా ప్రతీకార సుంకాలు విధించడంతో దీనిపై తీవ్ర ప్రభావం పడింది. బుధవారం 100 కౌంట్ రొయ్య ధర కిలో రూ.240. ఆ మరుసటి రోజే రూ.200కి పడిపోయింది.మామూలుగా 40, 30, 20 కౌంట్లు ఉండే రొయ్యలనే యూఎస్‌కు పంపుతారు. ట్రంప్ విధించిన సుంకాలను వంకలుగా చూపిస్తూ వాటిపై గరిష్ఠంగా కిలోకు రూ.30-40 వరకు తగ్గించడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు

# బెయిల్ ప్రదక్షిణలు...

**విజయవాడ :** ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది.తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది.అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.

దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్.గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి.ఇదిలా ఉంటే మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సైతం అరెస్ట్ భయంపట్టుకుదని ప్రచారం ఏపీ పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతోంది. నెల్లూరు క్వార్జ్ అక్రమ తరలింపు కేసులో విచాణకు రావాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా.. ఆయన విచారణకు రావడం లేదు. విచారణ మాట పక్కన పెడితే అసలు కాకాణి పోలీసులకు అందుబాటులోకి రావడం లేదు.సోషల్ మీడియాలో మాత్రం తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని పోస్టులు పెడుతున్నారు. మరోసారి కార్యకర్తలకు ఫోన్ చేసి తాను నెల్లూరులోనే ఉన్నట్లు చెబుతున్నారట. ఇలా కాకాణి ఎక్కడ ఉన్నారో క్లారిటీ ఇవ్వకుండా పోలీసులతో దోబూచులాడుతున్నారని పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తున్న టాక్.ఏది ఏమైనా కొందరు వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మరికొందరు నేతలు మాత్రం విచారణకు పిలిచినా రాకుండా తిరుగుతున్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది


## సంపాదకీయం

# సమిష్టి డిమాండ్ తగ్గిపోతోంది

సాధారణంగా సమష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్ట కాలంలో వస్తువులు, సేవలకు మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించ బడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగా వర్ణిస్తారు. ప్రపంచ సమష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి వి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయ సంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీ రేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినత్వం, కొవిడ్ మహమ్మారి పరిణామాలు, లాజిస్టిక్స్ సవాళ్లు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి. సమష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూల దేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచ వృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది, ఇది చారిత్రక (2000–19) సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం, బ్రెజిల్ వరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి. అనేక ఇతర ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడా తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలోమొత్తం డిమాండ్‌లో తగ్గుదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏదేశమైనా దేశీయ వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో భిన్న పరిణామాలను కలిగిస్తుంది. ఆర్థిక మాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ప్రభావం, నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) వంటి విస్తృత ఆర్థిక పరిణామాల కారణంగా భారతదేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఈ ప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యం వరకు వివిధ రంగాలలో అలలు రేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినపుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6%. ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితం చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కోవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. ప్రభుత్వ సంస్కరణలు వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి), మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారత దేశంలో ప్రైవేట్ వినియోగం స్థూల దేశీయోత్పత్తిలో 64.8% వాటాను కలిగి ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారతదేశం గణనీయమైన కోలుకుంది. అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10% దోహదపడుతుంది. వచ్చే దశాబ్దంలో దాదాపు 9- 10% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది, 2032 నాటికి దాదాపు %వి%2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారతదేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది. సాంకేతికత, ఇ- కామర్స్, తయారీ వంటి రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రవాహాలు బలంగా ఉన్నాయి. 2024లో, ఏప్రిల్- డిసెంబర్ కాలంలో భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) 27% పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర ఎఫ్‌డిఐ తగ్గింది. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది, ఇది స్థూల దేశీయోత్పత్తి లో 19.4%.ఈ భాగాలలో ఏదైనా తగ్గుదల సమిష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. మెరుగుపరచడానికి చర్యలు ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణ వ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు వారి బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ గతంలో ప్రతికూల వడ్డీ రేట్లతో ప్రయోగాలు చేశాయి. ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు ఆర్థిక విధానాన్ని ఉపయోగించవచ్చు. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్, 2021 అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్లు వంటి పెద్ద-స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మొత్తం డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో ఆర్థిక ఉద్దీపన ప్రకటించాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో అమెరికా నిరుద్యోగ బీమా ప్రయోజనాలు, అలాగే స్పెయిన్, ఫిన్లాండ్ వంటి దేశాలలో యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ (యుబిఐ) చర్చలు ఇందుకు ఉదాహరణలు. ఇటీవల, చైనా భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మొత్తం డిమాండ్‌ను పెంచడానికి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడానికి ఒక ఉదాహరణ.

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగు వారి భాగస్వామ్యం

తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6 న మహాత్మా గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్య పరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచి పోలేని నేపథ్యం. భారత దేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మా గాంధీచే ప్రారంభించ బడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లిం చేందుకు నిరాకరించి, మార్చి 12, 1930న చేప ట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్య మాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమం నుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్ లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూ సాగింది. కనుక దీనికి ఉప్పు సత్యాగ్రహ కార్యక్రమంగా పేర్కొంటారు. కోట్లమంది భారతీయులపై బ్రిటిష్ రాజ్ వేసే ఉప్పు పన్నుకు వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. 1920 – 22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26 న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ రాజ్ పన్ను ఆదాయంలో 8.2% వరకూ ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ... “గాలి, నీరూ... ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం” అని అని పేర్కొన్నారు. ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5 న వార్తా పత్రికలు రాసాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12 న అహ్మదాబాదు లోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6 న దండిలో ముగుస్తుందని పత్రికలు పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి



1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసారు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజుల కు ముందే బ్రిటిష్ వారు గాంధీని మార్చి 5, 1930 న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80,000 వేలకు పైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షల కొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితో పాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి దండి మార్చిలో గాంధీతో పాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీ సిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పు సత్యాగ్రహం సమయం లోనే ‘కవిరాజు’ త్రిపురనేని రామస్వామి చౌదరి... “వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరొ తెల్పుడి” అనే గేయ కవితను రాశారు. మాక్సిం గోర్కీ రాసిన రష్యన్ నవల ‘ది మదర్’ను ‘అమ్మ’ పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈ ఉద్యమ సమయంలోనే దేశద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మ జోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే ‘ఆంధ్రా దండి’గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భం లోనే కేంద్ర శాసన సభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటాచలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లఘించి బులుసు సాంబమూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ ( మాలపల్లి నవల రచయిత), ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖ పట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు.

# బంగ్లా తీరు మారాల్సిందే!

ఏదైనా మోతాదు మించితే వికటిస్తుంది. ఆశించిన ఫలితం రాకపోగా అనవసర ప్రయాస మిగులు తుంది. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌కు ఆలస్యంగానైనా ఇది అర్థమైందో లేదో సందేహమే. గతవారం ఆయన చైనా పర్యటనకు వెళ్లారు. ఆ పర్యటన విజయవంతమైందని బంగ్లా ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంది. కానీ అక్కడ తెలిసీ తెలియకుండా యూనస్ మాట్లాడిన మాటలవల్ల బంగ్లాకు ఒరిగిందేమీ లేకపోగా, ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పించుకోవాల్సివచ్చింది. నిరుడు ఆగస్టులో ప్రజా ఉద్యమం పర్యవసానంగా అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి కోల్పోయి మన దేశంలో ఆశ్రయం పొందినప్పటినుంచీ ఇరు దేశాల సంబంధాలూ దెబ్బతిన్నాయి. అక్కడ మైనారిటీ హిందువులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయి. హత్యలు, అత్యా చారాలు అధికమయ్యాయి. మత ఛాందసవాదుల ప్రాబల్యం ఎక్కువైంది. ఈ పరిణామాల అనంతరం ఇరు దేశాలమధ్యా ఉన్నతస్థాయి భేటీ జరగటం ఇదే ప్రథమం. శు క్రవారం థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన ఏడు దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాల కూటమి బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా యూనస్‌తో విడిగా భేటీ అయినప్పుడు ఉద్రిక్తతలు పెంచే ప్రకటనలు చేయటం మానుకోవాలని మోదీ సూచించినట్టు చెబుతున్నారు. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగు పడాలంటే నిర్మాణాత్మక, ఆచరణీయ వైఖరితో ఉండాలని కూడా సలహా ఇచ్చారట. తమ దేశంపై తప్పుడు ప్రచారం సాగుతోందని బంగ్లా దబాయించినా సామాజిక మాధ్యమాల్లోని వీడియోలు నిజమేమిటో వెల్లడిస్తూ వచ్చాయి. వీటిపై విచారణ జరిపించి బాధ్యులైన వారిని అరెస్టు చేయాలని, ఇవి పునరావృతం కానీయరాదని గతంలోనే మన దేశం డిమాండ్ చేసింది. ప్రస్తుత భేటీలో కూడా మోదీ దీన్ని లేవనెత్తారు. మాజీ ప్రధాని హసీనాను అప్పగించాలన్న యూనస్‌కు... అలా అడగటా నికి ఇది వేదిక కాదని మన విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ చెప్పాల్సి వచ్చింది. యూనస్ పూర్వాశ్రమంలో ఆర్థిక శాస్త్ర ఆచార్యుడు. గ్రామీణ బ్యాంకు వ్యవస్థ రూపశిల్పిగా, మైక్రో ఫైనాన్స్ విధాన నిర్ణేతగా బంగ్లా గ్రామీణ ప్రజల జీవనాన్ని మెరుగుపరిచేందుకు చేసినకృషికి 2006లో ఆయనకు నోబెల్ శాంతి పురస్కారం లభించింది. పలు ఐక్యరాజ్యసమితి అనుబంధ సంఘాలకు సారథ్యం వహించారు. ఇదంతా బాగున్నా షేక్ హసీనాతో వచ్చిన విభేదాల కార ణంగా ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. కేసులు వచ్చి పడ్డాయి. మైక్రో ఫైనాన్స్ వ్యవస్థ వల్ల గ్రామీణులకు మేలు కలగకపోగా అప్పుల్లో కూరుకుపోయారన్న ఆరోపణలూ వచ్చాయి. తనకు ససేమిరా పడని హసీనాకు మన దేశం మద్దతుగా నిలిచిందన్న ఆక్రోశం యూనస్‌కు ఉండొచ్చు. ఇరుగు పొరుగు సత్సంబంధాలతో మెలగటం, ఇచ్చిపుచ్చుకోవటం, అభివృద్ధి సాధించటం



అత్యవసరమని ఆయన ఇప్పటికీ గ్రహించలేదని చైనాలో ఆయన చేసిన వ్యాఖ్యలు చెబుతున్నాయి. ఈశాన్య భారత్‌లోని ఏడు రాష్ట్రాలూ సముద్రతీరం లేనివని, కనుక ఈ ప్రాంతంలో అందరూ తమపై ఆధారపడక తప్పదని యూనస్ చైనాలో వ్యాఖ్యానించారు. అక్కడితో ఆగలేదు. మౌలిక సదుపాయాలూ, కనెక్టివిటీ సరిగాలేని ఈ ప్రాంతంలో పెట్టుబడులకు భారీ అవకాశాలున్నాయని చైనాకు గుర్తుచేశారు. అది తెలివితక్కువతనమో, మతిమరుపోగానీ... భారత్‌కు రెండువైపులా 6,500 కిలోమీటర్ల పొడవైన విస్తృత తీరప్రాంతం ఉందన్న సంగతి ఆయనకు తట్టలేదు. ఈశాన్యంలో రహదారులు, రైల్వే నిర్మాణం మరింత మెరుగుపరిస్తే... జలరవాణాను పెంచితే దేశంలోని ఏ తీరప్రాంతంనుంచి అయినా విదేశాలకు ఎగుమతులు చేయటం ఎంత పని! యూనస్ వ్యాఖ్యల్ని అపార్థం చేసుకున్నారని బంగ్లా విదేశాంగ శాఖ ముక్తాయిస్తోంది. కానీ సమయమూ,సందర్భమూ గమనిస్తే అది నిజం కాదనిపిస్తుంది. తాము పాకిస్తాన్‌తోపాటు చైనాకు దగ్గర కాబోతు న్నామని మన దేశాన్ని నేరుగా హెచ్చరించటమే ఇది. బంగ్లాదేశ్‌కు ఆర్థిక కష్టాలు దండిగానే ఉన్నాయి. అందులో కొన్ని స్వయంకృతం. బంగ్లాకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిలిపేశారు. హసీనా పదవీచ్యుతి తర్వాత అక్కడ మతఛాందసుల వీరంగంతో మన దేశం కూడా బంగ్లాను దూరం పెట్టింది. దాంతో నిధుల లేమితో అది సతమతమవుతోంది. ఇటీవల బియ్యం కొరత ఏర్పడి అది పాకిస్తాన్‌ను ఆశ్రయించినా అక్కడినుంచి చాలినంత అందలేదు. పైగా భారత్‌నుంచి వచ్చే బియ్యంతో పోలిస్తే వ్యయం తడిసి మోపెడవుతోంది. ప్రధాన సలహాదా రయ్యాక యూనస్‌ను మన ప్రభుత్వం అభినందించినా, భారత్‌లో పర్యటించాలని ఆహ్వానం పంపలేదు. అందుకే తొలి పర్యటనకు యూనస్ కావాలని చైనాను ఎంచుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే చైనాను ఆకాశానికెత్తి మనల్ని చిన్నబుచ్చే యత్నం చేశారు. ఇంతచేసినా 210 కోట్ల డాలర్ల పెట్టుబడికి చైనా సమ్మతించింది. దాదాపు వంద కంపెనీలు 100 కోట్ల డాలర్లమేర మదుపు చేయటానికి అంగీకరించాయి. ఈ రెండు ప్రతిపాదనలకూ నిర్దిష్ట గడువు లేదు. ఎప్పుడొస్తాయో తెలియదు. కానీ బంగ్లాకు తక్షణసాయం కావాలి. అది అధిక ధరలతో, నిత్యావసరాల కొరతతో సతమతమవుతోంది. మత ఛాందసులు ఈ స్థితిని తమకు అను కూలంగా మలుచుకునే పనిలో ఉన్నారు. మోదీ అన్నట్టు సుస్థిర, ప్రజాతంత్ర, శాంతియుత దేశ మన్న అభిప్రాయం కలిగించినప్పుడే బంగ్లాకు అన్నివైపులనుంచీ సాయం అందుతుంది. అరాచక శక్తులకు ఆటపట్టయితే, భారత్ వ్యతిరేకతే ఊపిరిగా బతుకుతానంటే ప్రయోజనం శూన్యం. యూనస్ ఈ సంగతిని ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న కొండముది...

**బాపట్ల జిల్లా ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కేంద్రమైన బాపట్ల పటేల్ నగర్ లో ఉన్న పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు అధ్యక్షతన లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొండముది బంగారు బాబు మాట్లాడుతూ మేధావులు యోధులు బలిదానాలతో నిర్మితమైనటువంటి భారతీయ జనతా పార్టీలో పని చేయడానికి కేవలం రాజకీయ ఉత్సాహమే కాకుండా గుండెలనిండా దేశభక్తి ఉంటే సాధ్యమవుతుందని తెలిపారు కార్యకర్తలకు ప్రాధాన్యతను ఇచ్చే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు రాబోవు రోజుల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా ప్రయత్నిస్తుందని తెలిపారు బాపట్ల జిల్లాలో కూడా భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాబు నాగేంద్ర,స్థాపనా దివాస్ జిల్లా కన్వీనర్ సుగ్గున గణేష్ బాబు విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు తమ్మన శ్రీనివాసరావు, కొట్రా



వెంకట రామకృష్ణ, మోర్ల కృష్ణ ప్రసాద్ మండల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 19 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్...

**బాపట్ల జిల్లా ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఇంకొల్లు సర్కిల్ పోలీస్ అధికారులు సిబ్బంది సంయుక్తంగా కారంచేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంకలమర్రు గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరం పై ఆదివారం మెరుపు దాడి చేశారు. కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలోని పొలాలలో నగదును పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే ఖచ్చితమైన సమాచారంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి మోయిన్ పర్యవేక్షణలో ఇంకొల్లు సీఐ రమణయ్య ఆధ్వర్యంలో కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం ఎస్ఐ లు వెంకటరావు, సురేష్, రమేష్ లు వారి స్టేషన్ ల సిబ్బంది సంయుక్తంగా కలిసి పేకాట శిబిరంపై మెరుపు దాడి చేసినారు. పేకాట ఆడుతున్న 19 మందిని అదుపులోకి తీసుకొని రూ. 1,80,000/- నగదు సీజ్ చేసినారు. పేకాట శిబిరంపై మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న ఇంకొల్లు సర్కిల్ పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పేకాట ఇతర అసాంఘిక



కార్యకలాపాల పట్ల పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100/112 లకు లేదా స్థానిక పోలీసు అధికారులకు ఫోన్ చేసి తెలపాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సి.పి.ఎస్ రద్దు కోసం ఉద్యోగుల చైతన్య యాత్ర

**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**

2025 మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సి.పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సి.పి.ఎస్ ఉద్యోగులారా ఏకం కండి అనే నినాదంతో చైతన్య యాత్ర తలపెట్టనున్నామని సి.పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ అన్నారు. ఈ నేపథ్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కమిటీ సభ్యులతో జిల్లా కమిటీ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు 26 జిల్లా లలో సుమారు 1000 కిలోమీటర్లు మూడు విడతలు గా అన్ని జిల్లా కలెక్టర్లకు పాత పెన్షన్ కోరుకుంటూ వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం తీసుకుందని అన్నారు. అందులో భాగంగా ముందుగా 'మే' డే రోజున తిరుపతి లో ఈ సిపిఎస్ ఉద్యోగుల చైతన్య యాత్ర కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎస్ ఉద్యోగులు ఉన్న అన్ని ప్రభుత్వ విభాగల్లో ఉద్యోగులని కలుస్తూ సిపిఎస్ విధానం వల్ల ఏ విధంగా నష్టపోతున్నామో, పాత పెన్షన్ విధానంలో ఏ సౌకర్యాలు ఉన్నాయో వివరిస్తూ సెప్టెంబర్ 1న రాష్ట్ర రాజధాని అమరావతి లో "పెన్షన్ మార్చ్" కి పిలుపు ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని లేని పక్షంలో అప్పటి వరకు ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పోరాటం పాత పెన్షన్ కోసం మాత్రమే అని, నిజాయితీ గా ఉద్యమం చేసే అన్ని సంఘాల సహకారం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏపీ సిపి సి తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటూరు రేఖ, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, సభ్యులు ధరణి కుమార్, ఈశ్వర్ నాయక్, చలపతి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి/ఒంటిమిట్ట** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కంకణబట్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం నిర్వహించామన్నారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెప్పారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్టు వివరించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు.



## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా



**ఎప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** మొదటిసారిగా తిరుమలకు విచ్చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ ఈవో జె. శ్యామల రావు, అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు మేళతాళాల మధ్య వేద మంత్రాలు నడుమ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సంప్రదాయబద్ధంగా ఇష్టికఫాల్ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం తరువాత భారత ప్రధాన న్యాయమూర్తి ని అర్చకులు శేష వస్త్రం కప్పిన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అటు తరువాత టీటీడీ ఈవో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇన్ ఛార్జ్ సీవీఎస్వో హర్షవర్ధన్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం, హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుమ్మనూరు ఈశ్వర్





**గుంతకల్లు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** గుత్తి మండలం జక్కలచెరువు గ్రామం లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రామాలయం నందు ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్యఅతిధులుగా హాజరై సీతారాముల కళ్యాణం లో పాల్గొని స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుత్తి మండల, పట్టణ, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు జక్కలచెరువు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**బద్వేల్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని ఎన్జీవో హెూం లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిజెపి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ పోరుమామిళ్ల రోడ్డులో జడ్పీ హైస్కూల్ గేట్ ఎదురుగా బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదుపరి ఎన్జీవో హెూమ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని బద్వేల్ పట్టణంలో గర్వంగా నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు. బొమ్మన విజయ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావానికి పునాది వేసిన మహనీయులు అటల్ బీహార్ వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వానీ గారికి ధన్యవాదములు తెలుపుకుంటూ బిజెపి పార్టీ పేదల కోసం ఏర్పడిన పార్టీ. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నటువంటి ఏకైక పార్టీ అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ బిజి వేముల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు కటారి కిరణ్ కుమారి, తుడిమెల్ల విజయలక్ష్మి,పట్టణ ప్రధాన కార్యదర్శి ముఖం. శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ సంఘసేవక్ రామకోటి రాజు, బిజెపి సీనియర్ నాయకులు కుప్పాలా నరసింహులు, వనం నరసింహులు, సుబ్బారెడ్డి, బిజెపి సోషల్ మీడియా ఇంచార్జ్ సంజీవరెడ్డి, కార్యదర్శి తిరుపతిరెడ్డి, వల్లే వారి పల్లె సుబ్బారెడ్డి, 32 వార్డు బీసీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి జిల్లాలో నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ ని కోరిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్



**గుంతకల్లు ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి అయిన నారా లోకేష్ ని శుక్రవారం ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ కలిసి విద్య సాబంధించిన విషయాలను మంత్రి లోకేష్ దృష్టి తీసుకు వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తో వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎంతో ముఖ్యమైన విద్యకు సంబంధించిన నవోదయ పాఠశాలను జిల్లాలకు ఒకటి మాదిరిగా ఏర్పాటు చేయలేక పోయారు. కావున ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో జిల్లాకు ఒక నవోదయ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు విద్యా శాఖ మంత్రిగా చొరవ తీసుకొని ప్రతి జిల్లాలోనూ ఒక నవోదయ పాఠశాలలు నిర్మాణం చేసి గ్రామీణ నిరుపేద విద్యార్థులకు. సి బి ఎస్ ఈ. సిలబస్ చదువుకునే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నిధులు పాఠశాలలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన అంశము తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి విద్యా సంవత్సరంలో అన్ని అనుమతులు పొందే విధంగా కృషి చేస్తానని తెలపడం జరిగింది. ఈకోణంలో ఆలోచించే. మాదిగ దండోరా కు మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

## ఒంటిమిట్ట శ్రీ రాములవారి కల్యాణానికి తలంబ్రాల తయారీ ప్రారంభం

# రాములవారి సేవలో శ్రీవారి సేవకులు




**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిది :** ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో ఆదివారం తలంబ్రాల తయారీ శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో టీటీడీ ప్రారంభించింది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పిఏసి వద్దకు తీసుకొచ్చారు. శ్రీ సీతా రామ కళ్యాణం కోసం తలంబ్రాల తయారీకి అవసరమయ్యే పసుపు వినియోగించేందుకు ఏప్రిల్ 3న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేసి, తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు శ్రీవారి సేవకులు వచ్చారు. దాదాపు 425 మంది శ్రీవారి సేవకులు లక్షకు పైగా తలంబ్రాల ప్యాకెట్ల తయారీలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో ప్రశాంతి, పిఆర్ఓ (ఎఫ్ఏసి) నీలిమ, ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పట్టాభి రామాలయం వద్ద వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలు.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి. (కొట్టి రామం ) ఏప్రిల్ 6.** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని గ్రామాలలో వీధి వీధినా గల రామాలయాల వద్ద ఆదివారం శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణోత్సవం జరిపించి తీర్థ ప్రసాదాలను పంచారు. ఈ సందర్భంగా పలు ఆలయాల వద్ద అన్న సమారాధన జరిపారు. పోడూరు మండలం పెనుమదంలోని తూర్పు వీధిలో గల శ్రీ పట్టాభి రామాలయం వద్ద నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితులు నిట్టల కామేశ్వర శర్మ పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు, స్వామివారి కళ్యాణోత్సవం జరిగింది. సీతారాముల వారి కళ్యాణోత్సవంలో పలువురు దంపతులు మహిళా భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్న సమారాధన ఘనంగా జరిపారు ఆలయ కమిటీ సభ్యులు అన్న సమారాధనను పర్యవేక్షించారు. పాలకొల్లు, పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాలలో శ్రీ రామ నవమి వైభవంగా జరిగాయి.

# నాలుగు ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం

**కారులో రవాణా చేస్తున్న స్మగ్లర్ అరెస్టు**

**ఆపకుండా వెళ్లిన వాహనాన్ని వెంబడించి పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు**




**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** అన్నమయ్య జిల్లా మండలం రాయచోటి %-% గడికోట మార్గంలో అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ఎర్రచందనం దుంగలు, వాటిని రవాణా చేస్తున్న కారును స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్ ను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ చీఫ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి. వినోద్ కుమార్ టీమ్ శనివారం అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ సానిపాయ రేంజిలోని వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో స్థానిక ఎఫ్బీఓ జి. అనిల్ కుమార్ తో కలసి కూంబింగ్ చేపట్టారు. తరువాత రాయచోటి %-% గడికోట మార్గంలో వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఒక కారు వేగంగా రావడంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్సు పోలీసులు కారును ఆపేందుకు ప్రయత్నించారు. కారు ఆగకుండా వెళ్లడంతో టాస్క్ ఫోర్సు పోలీసులు వెంబడించి వాహనాన్ని అటకాయించారు. దీంతో కారులో ఉన్న వ్యక్తి దిగి పారిపోయే ప్రయత్నం చేయగా, చుట్టుముట్టి పట్టుకున్నారు. కారులో చూడగా నాలుగు ఎర్రచందనం దుంగలు లభించాయి. కారులోని వ్యక్తిని అరెస్టు చేసి, కారుతో సహా ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తరలించారు. డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి. (కొట్టి రామం.) ఏప్రియల్ 6.** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గ్రామ గ్రామాన జరిగాయి.పాలకొల్లు నియోజకవర్గం కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు పోడూరు, పాలకొల్లు మండలాలలోని గ్రామాలలో జరిగిన బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వేడంగిలో నూతనంగా నిర్మించిన జెండా స్తూపం వద్ద బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ముందుకు నడిపిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పోడూరు మండల అధ్యక్షులు చింతపల్లి రమేష్, బిజెపి సీనియర్ నాయకులు చెల్లబోయిన మురళీ కృష్ణ, కొండేటి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు...



**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి), తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతికి మూడు రోజుల పర్యటన నిమిత్తం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విచ్చేసిన విషయం విధితమే. ఈ పర్యటనలో భాగంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తర్వాత గెస్ట్ హౌస్ చేరుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్ కు తిరుపతి జనసేన నేతలు తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, నగర కార్యదర్శి. సాయి దేవ్ యాదవ్,తరితరులు కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రిగా నాదెండ్ల మనోహర్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ప్రజా పంపిణీ వ్యవస్థకు బలమైన పునాదులు పడ్డాయని తెలియజేశారు.

## శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న జనసేన సమన్వయకర్త...



**బాపట్ల జిల్లా ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పట్టణంలోని రైలు పేటలో ప్రజాహిత పరివారం వారి ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా గోపాలం బుజ్జి, గోపాలం రఘుపతి సీతారాముల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రజాహిత పరివారం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొన్నారు అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాటూరి రత్నకుమార్, నామన శ్యామ్ కుమార్, మరియు జనసేన నాయకులు,జన సైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బోనుకు చిక్కిన చిరుత...ఊపిరి పీల్చుకున్న ప్రజలు

**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**



గత కొంతకాలంగా తిరుపతి ప్రజలకు యూనివర్సిటీ విద్యార్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత పులి ఎట్టకేలకు బోనుకు చిక్కింది. గత కొంతకాలంగా తిరుపతి ఎస్ వి యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీలలో చిరుత పులి సంచారం కలకలం రేపు పొంది. దీంతో విద్యార్థులు ఆందోళన చెందడంతో అటవీ శాఖ అధికారులు చిరుతను బంధించేందుకు వేదిక్ యూనివర్సిటీ, ఎస్వీ యూనివర్సిటీలో మూడు బోన్లను ఏర్పాటు చేశారు. చిరుత కదలికలపై ట్రాపింగ్ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారు. పలుమార్లు బోన్ల వద్దకు వచ్చిన చిరుత బోన్ లోకి ప్రవేశించలేదు. ఎట్టకేలకు శనివారం రాత్రి యూనివర్సిటీలోని ఓ బోన్ లోకి చింత ప్రవేశించింది. దీంతో వర్సిటీలోని విద్యార్థులు అధ్యాపకులు ఊపిరి పీల్చుకున్నారు. బోనుకు చిక్కిన చిరుతను శేషాచల అటవీ ప్రాంతంలోని దట్టమైన అడవిలో విడిచిపెడుతున్నట్టు ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు.

## నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో గాడిన పడిన ప్రజా పంపిణీ వ్యవస్థ:దేవర మనోహర్



**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడిలో పడిందని జనసేన చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర్ అన్నారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి విచ్చేసిన నాదెండ్ల మనోహర్ ను జన్మదిన సందర్భంగా దేవర మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి ఆస్థానం.







**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారంనాడు శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభంధములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి: సి ఆర్ రాజన్



**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీరామనవమి పురస్కరించుకొని చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ చైర్మన్ సి ఆర్ రాజన్ శ్రీకాళహస్తి మండలం కె వెంటాపురం గ్రామంలో శ్రీరామ మందిరం ప్రారంభోత్సవానికి,రేణిగుంట మండలం గుత్తి వారి పల్లె గ్రామంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సి ఆర్ రాజన్ కు ఘన స్వాగతం లభించింది. కార్యక్రమ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు. సిఆర్ రాజన్ ప్రత్యేక పూజలలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం కార్యక్రమ నిర్వాహకులు శ్రీ సీతారాముల వారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా సిఆర్ రాజన్ మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి అనుగ్రహం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మన రాష్ట్రం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఆర్ రాజన్ తోపాటు జిల్లా పార్లమెంట్ సెక్రటరీ మోహన్ రెడ్డి,జిల్లా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర నాయుడు ,రాష్ట్ర వన్నియకుల డైరెక్టర్లు మునిరత్నం, బాల, టీడీపీ నాయకులు శేషాద్రి తదితరులు పాల్గొన్నారు

# తిరుపతిలో ఘనంగా 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి.**

**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి సెంట్రల్ మండలం అధ్యక్షులు దీపక్ యాదవ్, బిజెపి నాయకులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిరుపతిలో స్థానికంగా ఉన్న సెంట్రల్ పార్క్ వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్,రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి భరత మాత చిత్రపటానికి గౌరవ వందనాలు చేసి బిజెపి జెండాను ఎగరవేశారు.ఆ తరువాత బిజెపి నాయకులు టపాకాయలు పేల్చి స్వీట్లు తినిపించుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుపతి సెంట్రల్ మండలంలో భారీ స్థాయిలో 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా ఉన్నందుకు గర్వపడుతున్నానని అన్నారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ ఆశయాలను ప్రజలందరికీ చేరవేయాలని కార్యకర్తలను కోరారు. అదేవిధంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సుబ్రమణ్యం యాదవ్, పృద్వి రెడ్డి, పార్థసారథి, ప్రసాద్, వెంకటేష్ యాదవ్, డి.వి.రమణ, ప్రకాష్ యాదవ్,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం.. శ్రీ సీతారాముల కల్యాణం..!





**తుమ్మలగుంటలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు**
**పట్టువస్త్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు**
**కల్యాణమహోత్సవంలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**
**చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు**

**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిద్ధిలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు అంగరంగవైభవంగా సాగాయి. ముందుగా స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి దైనందిన పూజా కైంకర్యాలను జరిపించారు. అనంతరం గర్భాలయంలోని శ్రీసీతారామ సమేత లక్ష్మణ ఆంజినేయస్వాముల ఉత్సవ మూర్తులను బయటకు తీసుకువచ్చి అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయం ముందు ఏర్పాటు చేసిన వివాహ మండపానికి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీఠలపై కొలువు దీర్చారు. అనంతరం విశ్వక్సేనారాధన, గణపతి పూజలతో కల్యాణోత్సవ ఘట్టాన్ని ప్రారంభించారు. అనంతరం రక్షాబంధనాలను శ్రీరామ, సీతాదేవిల ఉత్సవమూర్తుల ముంజేతులకు ధరింపచేసిన అర్చకస్వాములు శాస్త్రోక్తంగా వివాహ తంతును జరిపించారు. వేదపండితుల మంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల శ్రీరామ నామ స్మరణల మద్యన శ్రీసీతారాముల కల్యాణం కన్నులపండువుగా సాగింది. ముందుగా నిర్ణయించిన శుభ ముహూర్తానికి రామయ్య చేయి తాకించిన మంగళ సూత్రాన్ని సీతమ్మ మెడలో అలంకరింప చేశారు. అనంతరం ముత్యాల తలంబ్రాలను రామయ్య, సీతమ్మల తలపై పోసిన అర్చకస్వాములు పూలమాలలు చేతబట్టుకుని ఆడుతూ ఆనందంగా కల్యాణ ఘట్టాన్ని జరిపించారు. అంతకు ముందు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కల్యాణోత్సవంలో పాలుపంచుకున్నారు.

**భక్తులు అందరికీ తలంబ్రాలు పంపిణీ**

శ్రీ సీతారాముల కల్యాణం చూడటానికి వచ్చిన భక్తులు అందరికీ అర్చకస్వాములు తలంబ్రాలను అందజేయడంతో భక్తులు పోటీపడ్డారు. అయితే తొక్కిసలాట జరగకుండా భక్తులు కూర్చున్న చోటుకే అర్చకస్వాములు తలంబ్రాలను తీసుకువెళ్లి ఇవ్వడంతో ఎక్కడా ఇబ్బందులు తలెత్తలేదు. ప్రతి ఏటా నిర్వహించే శ్రీరామ నవమి ఉత్సవాల తరహాలోనే ఈ ఏడాది కూడా ఉత్సవాలను నిర్వహించడంతో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీసీతారాముల కల్యాణాన్ని కనులారా వీక్షించి రామనామ స్మరణలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణ వేదికపై వేద పండితులు శస్త్రోక్తంగా జరిపిస్తున్న వివాహతంతును వీక్షించిన భక్తులు స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు స్వీకరించారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు అందరికీ ఆలయం వద్ద వడపప్పు, పానకంను ప్రసాదంగా అందజేశారు.

**రమణీయంగా శ్రీరామ పట్టాభిషేకం**

శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం కల్యాణ మహోత్సవాన్ని జరిపంచిన అర్చకస్వాములు సాయంత్ర శ్రీరామ పట్టాభిషేకంను శస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీసీతారామ కల్యాణం ముగిసిన తరువాత అయోధ్యకు శ్రీరామచంద్రుడు రాజుగా పరిపాలన సాగించడానికి దశరథమహారాజు ముక్కోటి దేవతల సాక్షిగా పట్టాభిషేకం చేసే ఘట్టాన్ని అర్చక స్వాములు చూడముచ్చటగా నిర్వహించారు. భక్తుల జయ జయ ధ్వానాల మద్యన శ్రీరాముని పట్టాభిషేకం రమణీయంగా సాగింది.

## భద్రాద్రి రాముడికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ చైర్మన్



**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి /భద్రాచలం**శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవారికి ఆదివారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరము టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ ఛైర్మన్ కు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో ఎల్ .రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు. అంతకుముందు స్థానిక ఐటీసీ అతిథి గృహం వద్ద టీటీడీ చైర్మన్ ను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ జితేష్ పాటిల్ లు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బొక్కసం ఇంఛార్జి గురు రాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓ.వి పేటలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**ప్రజా జ్యోతి( బూర్జ)** శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం ఓ.వి .పేట గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా భక్తజన సందోహం నడుమ వేద పండితుల మంత్రాచరణతో రామయ్య పెండ్లి వైభవంగా చేసినారు. ఈ వేడుకను కనులారా చూడటానికి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజల తరలివచ్చినారు. ఈ నేపథ్యంలో శ్రీ సీతారాముల ఆలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దునారు. ఆలయ పరిధిలో అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించినారు.

## నాదెండ్ల మనోహర్‌కు ఘనంగా వీడ్కోలు పలికిన కార్పొరేటర్ ఎస్ కె బాబు.



**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** మూడు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి విచ్చేసి తిరుగు పయనం అయిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు జనసేన నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ నేపధ్యంలో కార్పొరేటర్ ఎస్ కె బాబు మంత్రి నాదెండ్ల మనోహర్ ను శాలువాతో సత్కరించి చిత్రపటాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు. డిప్యూటీ, సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మైత్రిని రామాంజనేయుల మైత్రి తో పోలుస్తూ కార్పొరేటర్ ఎస్కే బాబు అందజేసిన చిత్రపటం పలువురుని ఆకర్షించింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ కు రూ. 10 లక్షలు ఆస్తినష్టం - ఎస్.ఈ. పి.సురేంద్ర నాయుడు


**విద్యుత్ యుజి కేబుల్స్ కాలిపోవడంతో పరిశీలించిన -ఈ.ఈ. విన్నకోటి చంద్ర శేఖర్ రావ్**



**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** అలిపిరి సెక్షన్ పరిధిలో గల 132 కె.వి. రుయా హాస్పిటల్ అండర్ గ్రౌండ్ కేబుల్స్ ను గుర్తు తెలియని వ్యక్తులు 3 కేబుల్స్ ను మంట పెట్టడం తో విద్యుత్ శాఖ కు 10 లక్షలు ఆస్తినష్టం వాటిల్లింది అని ఎస్.ఈ. పీ.సురేంద్ర నాయుడు తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలంకి ఆదివారం ఎస్.ఈ.తో పాటు ఆపరేషన్ టౌన్ డివిజన్ ఈ.ఈ. చంద్ర శేఖర్ రావ్, రుయా హాస్పిటల్ ఏమ్.డి. తో పాటుగా సంఘటన స్థలన్నీ పరిశీలించారు. పాదచారులకు ఇబ్బంది కలగకుండా వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్యను పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఎస్.ఈ. ఆదేశాలతో, టౌన్ డివిజన్ ఈ.ఈ. సూచనలతో వెంటనే సబ్ డివిజన్ అధికారులు స్పందించి ప్రత్యన్యమయంగా విద్యుత్ సప్లై ఇచ్చారు. ఎస్.ఈ సురేంద్ర నాయుడు తో పాటు టౌన్ డివిజన్ ఈ.ఈ. చంద్ర శేఖర్ రావ్ , కన్స్ట్రక్షన్ ఈ ఈ. బాలాజీ, విద్యుత్ ఏడిలు ఆంజనేయులు, ముని ప్రసాద్, ఏ.ఈ.లు ఉమాపతి, భాష, తదితరులు ఉన్నారు.

# అంతా రామమయం





**రాంభజన వీధిలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు**

**తరలివచ్చిన భక్తులు**

**జై శ్రీరామ్ నామ స్మరణతో మారుమ్రోగిన ఆలయం**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో రాంభజన వీధిలో శ్రీరామ మందిర సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరాముని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. దీంతో భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ పురోహితులు కూన పులి సూర్యనారాయణ ( బాబీ) , కూన పులి వినయ్ వేద మంత్రోర్చనల మధ్య స్వామివారి ప్రాణ ప్రతిష్ట,కలశ స్థాపన , స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ వేడుకలను 9 రోజుల పాటు 14 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నామని శ్రీరామ నవమి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ మందుల మోహన్ రావు , అధ్యక్షులు కోరుకొండ రాజశేఖర్ , ఉపాధ్యక్షులు బండారు గణేష్ , కోరుకొండ జోగారావు , ప్రధాన కార్యదర్శి వడగా రామారావు , ఉప కార్యదర్శి బొల్ల త్రినాథ రావు , పేకల శ్రీనివాస రావు , కోశాధికాటి అల్లం శెట్టి కైలాస రావు , మాడుగుల కృష్ణారావు,శ్రీరామ సేవా సంఘం సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం నాడు స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకం , 8 వ తేదీ మంగళవారం నాడు కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతున్నారు. అనంతరం వేంకటేశ్వర గానామృతం , ప్రతీ రోజూ సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 14 వ తేదీన శ్రీరామ పట్టాభిషేకం , వీటితో పాటు 9 రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు , 20 వ తేదీన మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు స్వామివారి వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శ్రీ రామ మందిరం సేవా సంఘం సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.



# అంగ రంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు





**పట్టువస్త్రాలు సమర్పించిన గడ్డ మనుగు రవికుమార్ దంపతులు.**

**బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాము.**

**జనసేన పార్టీ ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు.**

**(ప్రజాజ్యోతి న్యూస్)/జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో తాటియాకులగూడెం గ్రామ పంచాయతీలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు అంగరంగవైభవంగా సాగాయి. ముందుగా స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి దైనందిన పూజా కైంకర్యాలను జరిపించారు. అనంతరం గర్భాలయంలోని శ్రీసీతారామ సమేత లక్ష్మణ ఆంజినేయస్వాముల ఉత్సవ మూర్తులను బయటకు తీసుకువచ్చి అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయం ముందు ఏర్పాటు చేసిన వివాహ మండపానికి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీఠలపై కొలువు దీర్చారు. అనంతరం విశ్వక్సేనారాధన, గణపతి పూజలతో కల్యాణోత్సవ ఘట్టాన్ని ప్రారంభించారు. అనంతరం రక్షాబంధనాలను శ్రీరామ, సీతాదేవిల ఉత్సవమూర్తుల ముంజేతులకు ధరింపచేసిన అర్చకస్వాములు శాస్త్రోక్తంగా వివాహ తంతును జరిపించారు. వేదపండితుల మంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల శ్రీరామ నామ స్మరణల మధ్యన శ్రీసీతారాముల కల్యాణం కన్నులపండువుగా సాగింది. ముందుగా నిర్ణయించిన శుభ ముహూర్తానికి రామయ్య చేయి తాకించిన మంగళ సూత్రాన్ని సీతమ్మ మెడలో అలంకరింప చేశారు. అనంతరం ముత్యాల తలంబ్రాలను రామయ్య, సీతమ్మల తలపై పోసిన అర్చకస్వాములు పూలమాలలు చేతబట్టుకుని ఆడుతూ ఆనందంగా దంపతులు కల్యాణ ఘట్టాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాము, జనసేన పార్టీ ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు, మేకల శ్రీను, మామిళ్ళ అప్పారావు, రఘు బాబు, నెరుసు సుబ్బారావు, మామిళ్ల సీతారామయ్య, మామిళ్ళ రామకృష్ణ, కూరాకుల లక్ష్మణ్ , రంగా, నేర్పు శ్రీను,బాలకృష్ణ, ఆనంద్, శివ, కూరాకుల ప్రవీణ్ ,తదితరులు కమిటీ మెంబర్స్ భక్తులు నాయకులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రాములవారి కళ్యాణం





**అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**స్వామివారిని దర్శించుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని**

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలం కలుగులవలస గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సీతారామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు వేద మంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోర్చనల నడుమ స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. బొడ్డేపల్లి కోటేశ్వరరావు , హైమ దంపతుల కుమారుడైన బొడ్డేపల్లి శరత్ కుమార్ అనూష దంపతులచే , శ్రీరాముని తరపున అలాగని అదే గ్రామానికి చెందిన దవల రాము సృజన దంపతులు సీతమ్మ తల్లి తరుపున కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా వివాహ తంతును జరిపించారు. వేద పండితుల మంత్రాలు , మంగళ వాయిద్యాలు , భక్తుల శ్రీరామ నామ స్మరణ ల మధ్య శ్రీ సీతారాముల కల్యాణం వైభోపవేతంగా జరిగింది. ముందుగా నిర్ణయించిన శుభ ముహూర్తానికి రామయ్య చేయి తాకించి మంగళ సూత్రాన్ని సీతమ్మ మెడలో అలంకరింప చేశారు. అనంతరం తలంబ్రాలు తంతును జరిపించారు. ఈ కల్యాణాన్ని కనులారా వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ , శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ కమిటీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామ చంద్ర మూర్తికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయ కర్త చింతాడ రవికుమార్ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.. అనంతరం భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఊసవానిపేట గ్రామంలో వెలసిన సీతారాముల ఆలయంలో ఆలయ అర్చకులు మావుడూరి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ఘనంగా మహర్షి వాల్మీకి విగ్రహప్రతిష్ట



**ప్రజా జ్యోతి ప్రతినిధి అనంతపురం జిల్లా** అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలో వాల్మీకులు ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది..విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, భర్త గోళ్ళ రమేష్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి రాకేష్హాజరయ్యారు.. స్థానిక నాయకులతో కలసి మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు.. అనంతరం వారిని స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు..

## చూపురలను ఆకర్షించిన చిన్నారుల నృత్యం...




**ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు వద్దగల శిల్పారామంలో శ్రీ రామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం సందర్శకులకు వడపప్పు, పానకం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఆ తరువాత డ్యాన్స్ మాస్టర్ వి. సుజాత రాధాకృష్ణన్, కేరళ నాట్య కళాలయం, పుత్తూరు వారి చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు చూపురులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తూర్పుగోదావరిజిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి న్యూస్** భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది మండల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు భారతీయ జనతా పార్టీ గొప్పతనం సిద్ధాంతాలు కోసం నాయకులు కార్యకర్తలు స్మరించుకున్నారు,కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ , ఇమ్మని అనసూయమ్మ , ఇమ్మని శివకుమార్ ప్రసాద్, అరుణ , పామర్తి మార్కండేయులు,లింగాచార్యులు , నామ రంగయ్య , కృష్ణ , గోకవరపు జితేందర్ రవి కలిశెట్టిసన్యాసినాయుడు గుల్లి సత్తియ్య , ప్రగడ సత్యనారాయణ , బట్టు రమేష్ , చక్రి , మల్లిపూడి రాజేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## అన్షుల్ అవిజిత్ ను మర్యాదపూర్వం కలిసిన మాజీ మంత్రి కె. ఎస్ జవహర్





**తూర్పుగోదావరిజిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి న్యూస్** రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవానికి మరియు పలు విగ్రహాల ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగజ్జీవన్ రామ్ మనవలు అన్షుల్ అవిజిత్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు మాజీమంత్రి కె. ఎస్ జవహర్ మర్యాదపూర్వ కలిసి తమ పార్లమెంట్ పరిధిలోని కార్యక్రమాలకు విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలిపి శాలువాతో సత్కరించారు దళితుల అభివృద్ధి కొరకు పలు అంశాలపై చర్చించారు.
ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఆశిష్ లాల్, పసలపూడి సుభాష్ చంద్రబోస్ తదితరులు ఉన్నారు

# ఉద్యోగుల బకాయిలు చెల్లించిన ప్రభుత్వానికి ధన్యవాదములు: రాష్ట్ర బీసీ ఉపాధ్యాయ నేత డా.సందే మాధవ రావు

**గుంతకల్లు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని,వారి కుటుంబ కనీస అవసరాలు,సమస్యలు కూడా గుర్తించలేదని,దీంతో ఉద్యోగులు అన్ని విధాలా కష్టాలు పడుతూ తీవ్ర మనోవేదనకు గురి అయ్యారని రాష్ట్ర బీసీ ఉపాధ్యాయ నేత, ఉపాధ్యాయ విద్యార్థి తల్లి దండ్రులు చైతన్య వేదిక కన్వీనర్ డాక్టర్.సందే మాధవ రావు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సందే మాధవరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయు లు,పెన్షనర్లకు సంబంధించి చెల్లించాల్సిన దాదాపు 25వేల కోట్ల రూపాయలను చెల్లించకుండా,వాటిని బకాయిలుగా మార్చి పక్కనబెట్టిందన్నారు.ఇందు వల్ల ఉద్యోగ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడ్డారని, ఉద్యోగుల బకాయిల విషయంలో ప్రభుత్వాలు అలసత్వం వహించరాద న్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులు ప్రతినెల ఒకటవ తేదీననే జీతం తీసుకుంటు న్నారు.అదేవిధంగా గతంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,చిరంజీవి రావు ముఖ్యమంత్రికి ఇచ్చిన వినతి మేరకు కూటమి ప్రభుత్వం 6,200కోట్లకు సంబంధించి ఒకేసారి జిపిఎఫ్, గ్రాట్యిటి, మెడికల్ రీఎంబర్స్ మెంట్, సిపిఎస్ చందాకు సంబంధించి దాదాపు రూ.3,200 కోట్లు సిపిఎస్ ఉద్యోగులకు జమ చేయడం అభినందనీయమ న్నారు.ఇది చాలా మంచి పరిణామం అన్నారు.ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం అని సమస్యల పై ఎప్పటికప్పుడు ఉద్యోగ సంఘాలతో చర్చించటం హర్షించ దగ్గ విషయం.అని,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఇతర హామీలన్నింటినీ త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన వాటి పరిష్కారం కోసం కృషి చేసి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,చిరంజీవి రావు సఫలీకృతులయ్యార న్నారు.ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు స్నేహ పూర్వక ముగా ఉంటూ,రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



## ఈదురు గాలులకు రహదారిపై అడ్డంగా కూలిన భారీ వృక్షం



**తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం, ఏప్రిల్6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం లోఆదివారం సాయంత్రం ఆకస్మాత్తుగా వీచిన ఈదురు గాలులకు ప్రక్కిలంక నుండి గజ్జరం వెళ్లే ప్రధాన రహదారిపై ఎన్నో ఏళ్ల నాటి చరిత్ర కలిగిన చింత చెట్టు నేల కూలింది రహదారి కావడంతో ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కలిగింది ప్రమాద సమయంలో ఆ ప్రదేశంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గజ్జరం నుండి పోచవరం వెళ్లే గ్యాస్ కంపెనీ సమీపంలోవిద్యుత్
స్తంభం ఒకటి గాలులకు విరిగిపడిపోయింది ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు . తక్షణమే స్పందించిన విద్యుత్ శాఖ ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు

# కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు





- తరలివచ్చిన భక్తజనం
- కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని పొందూరు మండలకేంద్రంలో ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు పొందూరు జగన్నాథ ఆచార్యులు వేకువజామున స్వామివారికి పంచామృత అభిషేకం ,ప్రత్యేక పూజలు, పవళింపు సేవ,విష్ణు సహస్రనామ పారాయణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణం చేరుకున్నారు. జై శ్రీరామ్ అనే నామ స్మరణతో ఆలయం ప్రాంగణం మారుమ్రోగింది. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనం పై పొందూరు పురవీధులలో ఘనంగా ఊరేగించడం జరుగుతుందని పురోహితులు తెలిపారు. అనంతరం సాయంత్రం సమయాన 6:30 గంటలకు పండితుల వేద మంత్రోర్చనల మధ్య రాములవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలను సేకరించి ,శ్రీరామ చంద్రుని ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. 45వ

గౌరవ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్.

బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాము.



**(ప్రజాజ్యోతి న్యూస్)/జీలుగుమిల్లి** భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జీలుగుమిల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది మండల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు భారతీయ జనతా పార్టీ గొప్పతనం సిద్ధాంతాలు కోసం నాయకులు కార్యకర్తలు స్మరించుకున్నారు, కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి చాట్రాద్ ప్రసాద్ , మండల అధ్యక్షులు గుడ్ల రాము, ప్రధాన కార్యదర్శి పులగం వెంకట సుబ్బారెడ్డి, బీసీ మోర్చా గెడ్డం రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ బుగ్గల శివరామకృష్ణ, కూరాకుల ప్రవీణ్ , భోగి సురేష్ ,భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం, హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుమ్మనూరు ఈశ్వర్



గుంతకల్లు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): గుత్తి మండలం జక్కలచెరువు గ్రామం లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రామాలయం నందు ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పార్లమెంట్ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్యఅతిధులుగా హాజరై సీతారాముల కళ్యాణం లో పాల్గొని స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గుత్తి మండల, పట్టణ, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు జక్కలచెరువు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**బద్వేల్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని ఎన్జీవో హోం లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిజెపి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ పోరుమామిళ్ల రోడ్డులో జడ్పీ హైస్కూల్ గేట్ ఎదురుగా బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదుపరి ఎన్జీవో హోమ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని బద్వేల్ పట్టణంలో గర్వంగా నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు. బొమ్మన విజయ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావానికి పునాది వేసిన మహనీయులు అటల్ బీహార్ వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వానీ గారికి ధన్యవాదములు తెలుపుకుంటూ బిజెపి పార్టీ పేదల కోసం ఏర్పడిన పార్టీ. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నటువంటి ఏకైక పార్టీ అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ బిజి వేముల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు కటారి కిరణ్ కుమారి, తుడిమెల్ల విజయలక్ష్మి,పట్టణ ప్రధాన కార్యదర్శి ముఖం. శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ సంఘసేవక్ రామకోటి రాజు, బిజెపి సీనియర్ నాయకులు కుప్పాలా నరసింహులు, వనం నరసింహులు, సుబ్బారెడ్డి, బిజెపి సోషల్ మీడియా ఇంచార్జ్ సంజీవరెడ్డి, కార్యదర్శి తిరుపతిరెడ్డి, వల్లే వారి పల్లె సుబ్బారెడ్డి, 32 వార్డు బీసీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శేషవాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల కటాక్షం



**ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి/ఒంటిమిట్ట** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజైన ఆదివారం రాత్రి శేషవాహనంపై సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారు భక్తులను కటాక్షించారు. రాత్రి భజన బృందాల కోలాటాల నడుమ పురవీధుల్లో వాహనసేవ జరిగింది. ఆదిశేషుడు స్వామివారికి మిక్కిలి సన్నిహితుడు. త్రేతాయుగంలో లక్ష్మణుడుగా, ద్వాపరయుగంలో బలరాముడుగా శేషుడు అవతరించాడు. శ్రీవైకుంఠంలోని నిత్యసూరులలో ఇతడు ఆద్యుడు. భూభారాన్ని వహించేది శేషుడే. శేషవాహనం ముఖ్యంగా దాస్యభక్తికి నిదర్శనం. ఆ భక్తితో పశుత్వం తొలగి మానవత్వం, దాని నుండి దైవత్వం, ఆపై పరమపదం సిద్ధిస్తాయి. వాహన సేవలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ డ్యాం పరిధిలో మరోసారి అగ్నిప్రమాదం



**నల్గొండ:** నాగార్జునసాగర్ డ్యాం పరిధిలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. ఎర్త్ డ్యాం వద్ద ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు, డ్యాం అధికారులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే ఎర్త్ డ్యాంపై ఉన్న విద్యుత్ వైర్లు, సీసీ కెమెరాలు దగ్ధం అయ్యాయి. మరోవైపు గడిచిన రెండు, మూడు నెలల్లోనే నాగార్జున సాగన్ డ్యాం వద్ద పలుమార్లు అగ్నిప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. అసలు నిప్పు ఎలా పుడుతుందనే విషయం అర్థం కావడం లేదని అంటున్నారు. ఫిబ్రవరి 15వ తేదీన డ్యాం వద్ద డీఫారెస్ట్ ఏరియాలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటలు వ్యాపించి చెట్లు, మొక్కలు దగ్ధమైయ్యాయి. ఫిబ్రవరి 21న మళ్లీ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. డీఫారెస్ట్ ఏరియాలో మంటలు చెలరేగి చెట్లు, మొక్కలు కాలిపోయాయి. మార్చి 19న సైతం ప్రధాన ఎర్త్ డ్యాం వద్ద మంటలు వ్యాపించాయి. అక్కడ్నుంచి శివుడి పార్క్ వరకూ చెట్లు అగ్నిప్రమాదానికి గురయ్యాయి. అధికారుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే తరచూ ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయనే విషయం మాత్రం అధికారులకు అంతుచిక్కడం లేదు. మంటలు ఎందుకు వ్యాపిస్తున్నాయనే విషయం అర్థంకాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

## తిరుచానూరు శ్రీరాములు వారి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు...



ఏప్రిల్ 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధిల తిరుచానూరులో స్థానికంగా బజారు వీధిలో గల శ్రీ రాముల వారి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఉదయాత్పూర్వం స్వామివారిని సుప్రభాత సేవతో మేలుకొలిపి సహస్రనామార్చన చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శ్రీరామన ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంతుల వారికి ఆలయ అర్చకులు స్నపనతిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్నపన తిరుమంజనం లో భాగంగా ఉత్సవమూర్తుల విగ్రహాలకు పాలు,పెరుగు, నెయ్యి , పంచామృతాలతో అభిషేకాలు విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత ఉత్సవ మూర్తులను దగదగాయమానంగా అలంకరించి దర్శన భాగ్యం కల్పించారు సాయంత్రం తిరుచ్చి పై ఉత్సవ మూర్తులను వేంచేపు చేసి నగరపురవీధులలో ఊరేగించారు. భక్తులందరూ ఊరేగింపులో పాల్గొని కర్పూర నిరాజనాలు పట్టి తమ మొక్కు లు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# బిజినెస్

## ఒక తల్లిగా గర్వపడుతున్నా..
## భగవంతుడిని అదే కోరుకున్నా : నీతా అంబానీ




తన చిన్న కుమారుడు అనంత్ అంబానీ గుజరాత్‌లోని తమ పూర్వీకుల స్వస్థలమైన జామ్‌నగర్ నుంచి శ్రీకృష్ణుడి దివ్యక్షేత్రమైన ద్వారకకు పాదయాత్ర చేయడంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ సంతోషం వ్యక్తంచేశారు. అనంత్ అంబానీ ఆదివారం ద్వారకకు చేరుకొని శ్రీ కృష్ణుడిని దర్శించుకోవడం ద్వారా తన పాదయాత్రను ముగించారు. అనంతరం శ్రీరామ నవమిని పురస్కరించుకొని తల్లి నీతా అంబానీ, భార్య రాధికా మర్చంట్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్రలో తనకు తోడుగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంపై నీతా అంబానీ మాట్లాడుతూ.. తన కుమారుడు పది రోజులపాటు పాదయాత్ర చేసి ద్వారకకు చేరుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఒక తల్లిగా తనకు ఇది గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్యానించారు. అనంత్ అంబానీతోపాటు పాదయాత్రలో పాల్గొన్న యువకులంతా దేశ సంస్కృతిని వ్యాప్తి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా అనంత్‌కు మరింత బలాన్ని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నీతా అంబానీ పేర్కొన్నారు. అనంత్ అంబానీ జామ్‌నగర్ నుంచి ద్వారకకు 170 కిలోమీటర్ల పాదయాత్రను మార్చి 29న ప్రారంభించారు. రోజుకు 20 కిలోమీటర్ల చొప్పున నడిచారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో ఏడు గంటల చొప్పున నడుస్తూ మార్గమధ్యలో ఎదురయ్యే ప్రజలతో మాట్లాడుతూ ముందుకుసాగారు. ఈ యాత్రలో ఎక్కడికక్కడ స్థానికులు సైతం ఆయనకు సంఘీభావంగా నడిచారు. హనుమాన్ చాలిసా, సుందరకాండ, దేవీ స్తోత్రాలను వల్లె వేస్తూ ఈ ఆధ్యాత్మిక పాదయాత్రను అనంత్ ముగించారు.

## డెలివరీ చేతికి ఈకామ్ ఎక్స్‌ప్రెస్!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** సరుకు రవాణాలో అగ్రగామి సంస్థగా వెలుగొందడానికి డెలివరీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. దీంట్లోభాగంగా తన పోటీ సంస్థయైన ఈకామ్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్‌ను కొనుగోలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఒప్పందం విలువ రూ.1,407 కోట్లు. షేర్ల కొనుగోలు ద్వారా జరగనున్న ఈ ఒప్పందం వచ్చే ఆరు నెలల్లో పూర్తికానున్నట్లు వెల్లడించింది. ఈ కొనుగోలు ఒప్పందానికి కంపెనీ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు, కొనుగోలు అనంతరం ఈకామ్ సంస్థ యథావిధిగానే తన సేవలను కొనసాగించనున్నదని, అలాగే సబ్సిడరీగా కొనసాగుతుందని డెలివరీ ఎండీ, సీఈవో సైద్ సాహిల్ బారు తెలిపారు. ఇరు సంస్థల క్లయింట్లకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయనున్నట్లు%ౌ% మౌలిక సదుపాయల కల్పన, టెక్నాలజీ, నెట్‌వర్క్, ఉద్యోగాలను నియమించుకోవడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్టు ఆయన ప్రకటించారు.

# భారత్‌లో ఇకపై ఈ రెండు బైకులు కనిపించవు!

ఇండియన్ మార్కెట్లో బీఎండబ్ల్యూ మోటోరాడ్ ఎప్పటికప్పుడు కొత్త బైకులను లాంచ్ చేస్తూ.. అధిక ప్రజాదరణ పొందుతోంది. అయితే కంపెనీ ఇప్పుడు భారతదేశంలో తన %+ 310 +ూ �: + 310 =% బైకులను నిలిపివేసింది. ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇవ్వకపోవడం, అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉండటం వల్ల కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిజానికి కంపెనీ ఈ బైకుల డెలివరీలను 2025 జనవరి నుంచే నిలిపివేసింది. సుమారు ఏడు సంవత్సరాలు ఇండియాలో అమ్మకానికి ఉన్న అత్యంత సరసమైన ఈ బీఎండబ్ల్యూ బైకులను కంపెనీ దాని లైనప్ నుంచి తీసివేసింది. దీనిపై బీఎండబ్ల్యూ మోటోరాడ్ అధికారికంగా స్పందించలేదు. బీఎండబ్ల్యూ %+ 310 +ూ �: + 310 =% బైకులు 313 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ ద్వారా 34 %దీప్త్రజూ% పవర్, 28 %చీఎ% టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్‌ను పొందుతుంది. జీ 310 జీఎస్ 145 కిమీ/గం వరకు వేగవంతం అవుతుంది. జీ 310 ఆర్ బైక్ టాప్ స్పీడ్ 143 కిమీ/గం. బీఎండబ్ల్యూ కంపెనీ ఈ రెండు బైకులను నిలిపివేయడానికి.. సరైన అమ్మకాలు లేకపోవడం మాత్రమే కాదు, పూర్తిగా కొత్త ప్లాట్‌ఫామ్‌కు మార్గం సుగమం చేసుకోవడానికి అని తెలుస్తోంది. బహుశా రాబోయే రోజుల్లో కొత్త బైకులు మార్కెట్లోకి లాంచ్ అయ్యే అవకాశం ఉందని, నిలిపివేసిన బైకుల స్థానాన్ని అవి భర్తీ చేస్తాయని తెలుస్తోంది.



# చైనా సుంకాల ప్రభావం
# గోల్డ్ రేటు మరింత తగ్గుతుందా?





అమెరికా అధ్యక్షుడు 'డొనాల్డ్ ట్రంప్' ప్రపంచ దేశాలపై సుంకాలను ప్రకటించారు. ఆ తరువాత చైనా.. యూఎస్ఏ మీద 34 శాతం ప్రతీకార సుంకం ప్రకటించింది. దీంతో బంగారం ధర సుమారు రూ. 2,800 లేదా రెండు శాతం తగ్గింది. అమెరికా ప్రతీకార సుంకాల కారణంగా స్టాక్ మార్కెట్ భారీ నష్టాలను చవిచూసింది. ఈ సమయంలోనే బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా గోల్డ్ రేటు మరింత తగ్గే అవకాశం ఉందని కమోడిటీ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అమెరికా, చైనాతో సహా ఇతర దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం కారణంగా.. బంగారం ధరల ర్యాలీ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నదని ఎస్ఎస్ వెల్త్‌స్ట్రీట్ వ్యవస్థాపకురాలు 'సుగంధ సచ్‌దేవా' పేర్కొన్నారు. అయితే అమ్మకాలు మాత్రమే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇండియన్ మార్కెట్లో బంగారం ధరలు రూ. 83,100 (22 క్యారెట్ 10 గ్రామ్స్), రూ. 90,660 (24 క్యారెట్ 10 గ్రామ్స్) వద్ద ఉన్నాయి. వెండి ధరలు కూడా భారీగానే తగ్గుముఖం పట్టాయి. రాబోయే రోజుల్లో బంగారం ధరలు మరింత తగ్గే సూచనలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

## స్టార్టప్‌లకు
## 10 వేల కోట్ల ప్రత్యేక ఫండ్




**న్యూఢిల్లీ :** నిధులు లేక సతమతమవుతున్న స్టార్టప్‌లను ఆర్థికంగా ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లతో ప్రత్యేక ఫండ్‌ను ఏర్పాటు చేయబోతున్నది. ఈ విషయాన్ని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఢిల్లీలో జరుగుతున్న స్టార్టప్ మహాకుంభ్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని, దీంట్లోభాగంగా సిడ్బీ ప్రత్యేకంగా చిన్నస్థాయి స్టార్టప్‌లకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. స్టార్టప్ వ్యవస్థాపకులు, ఎంటర్‌ప్రెన్యూర్‌ల తమ ఆలోచనలు అమలులోకి వచ్చేందుకు సిడ్బీ ప్రత్యేకంగా కృషి చేయాలని, ముఖ్యంగా ప్రతి రాష్ట్రంలో ఒక సెంటర్‌ను నెలకొల్పాలని ఆయన సూచించారు.

# 15 ఏళ్ల పాటు కలిసి ఆడుతామని అస్సలు అనుకోలేదు




విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ.. భారత క్రికెట్ చరిత్రలో తమకంటూ ప్రత్యేకంగా కొన్ని పేజీలను లిఖించుకున్నారు. బ్యాటర్లుగానే కాకుండా కెప్టెన్లగానూ కీలక పాత్ర పోషించిన ఇద్దరు మేటి ఆటగాళ్లు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా భారత్‌కు రెండు ఐసీసీ టైటిల్స్‌ను అందించగా.. విరాట్ కోహ్లి సారథిగా ఆస్ట్రేలియా గడ్డపై తొలి టెస్టు సిరీస్ విజయాన్ని సాధించాడు. ఈ దిగ్గజ క్రికెటర్లు ప్రస్తుతం ఐపీఎల్-2025లో సీజన్‌లో బిజీబిజీగా ఉన్నారు. విరాట్ కోహ్లి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిథ్యం వహిస్తుండగా.. రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. సోమవారం(ఏప్రిల్ 7) వాంఖడే వేదికగా ఆర్సీబీ-ముంబై ఇండియన్స్ తలపడుతున్నాయి. ఈ క్రమంలో రోహిత్ శర్మతో తనకు ఉన్న అనుబంధాన్ని విరాట్ కోహ్లి అభిమానులతో పంచున్నాడు. గత 15 ఏళ్లగా తమ క్రికెట్ జర్నీ ఎలా జరిగిందో కోహ్లి వెల్లడించాడు. "ఎక్కువ కాలంగా ఒకరితో పాటు కలిసి ఆడుతున్నప్పుడు సహజంగా ఇద్దరి మధ్య మంచి అనుబంధమే ఉంటుంది. మా కెరీర్ ఆరంభంలో ఇద్దరికి ఒకే రకమైన సందేహాలు ఉండేవి. ఆ సమయంలో ఆటపై మాకున్న అవగాహనను ఒకరితో మరొకరు పంచుకుంటూ, నేర్చుకుంటూ ముందుకు వెళ్లాము. కెప్టెన్సీ విషయంలో కూడా ఇద్దరూ కలిసి పనిచేశాము. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అని తారతామ్యం లేకుండా మా జర్నీని కొనసాగించాము. మా ఆలోచనలను ఒకరికొకరు పంచుకునేవాళ్లం. మేమిద్దరం ఎక్కువగా ఒకే దానికి కట్టుబడి ఉండేవాళ్లం. ఆ నమ్మకమే జట్టు కోసం మరింత పనిచేయాలనే స్ఫూర్తినిచ్చింది. మేము ఇద్దరం కలిసిన ఆడిన సమయాన్ని ఆస్వాదించాము. మేము మా కెరీర్‌లను మరింత సుదీర్ఘంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తాము. మేము ఇద్దరం భారత్ తరపున 15 ఏళ్ల పాటు కలిసి ఆడుతామని నా కెరీర్ తొలినాళ్లలో అస్సలు అనుకోలేదు. మా ప్రయాణంలో ఎన్నో విలువైన జ్ఞాపకాలు ఉన్నాయి. రోహిత్‌తో ఇంత కాలం పాటు కలిసి ఈ ప్రయాణాన్ని కొనసాగించగలిగినందుకు చాలా సంతోషంగా ఉంది" అని కోహ్లి ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

## 'సింహం వచ్చేసింది'..
## బుమ్రా రాకతో జోష్‌లో ముంబై ఇండియన్స్





ఐపీఎల్ 18వ సీజన్‌లో ఓటములతో సతమతం అవుతున్న ముంబై ఇండియన్స్ అభిమానులకు తీపి కబురు. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆదివారం జట్టుతో కలిశాడు. ఈ విషయాన్ని ముంబై ఫ్రాంచైజీ వెల్లడించింది. 'సింహం వచ్చేసింది. రాజుగా మళ్లీ తన సామ్రాజ్యాన్ని పాలించేందుకు సిద్ధంగా ఉంది' అనే క్యాప్షన్‌తో పోస్ట్ పెట్టింది. దాంతో, ఐదుసార్లు ఛాంపియన్ ముంబై మళ్లీ జోరు కొనసాగించడం పక్కా అని ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. వెన్నునొప్పి కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన బుమ్రా ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు అందుబాటులో లేడు. దాంతో, ఈ పేస్ గన్ రాక కోసం యాజమాన్యం, అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. ఈ క్రమంలోనే కెప్టెన్ హార్దిక్ పాండ్యా, కోచ్ మహేల జయవర్ధనేలు బుమ్రా కమ్ బ్యాక్ గురించి హింట్ ఇచ్చారు. గాయం నుంచి కోలుకున్నాడని త్వరలోనే జట్టుతో కలుస్తాడని మీడియాతో చెప్పారు. అనుకున్నట్టే నేషనల్ క్రికెట్ అకాడమీ అతడికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వడంతో ముంబై స్క్వాడ్‌తో కలిశాడు. ఏప్రిల్ 7న వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో ఈ యార్కర్ కింగ్ బరిలోకి దిగే అవకాశముంది.

**సీనియర్లు ఉన్నప్పటికీ..**

ఆనవాయితీ ప్రకారం వరుసగా 13వ సీజన్‌ను ముంబై ఇండియన్స్ ఓటమితో ఆరంభించింది. తొలి పోరులో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో చిత్తుగా ఓడింది. ఆ తర్వాత విజయంతో ఖాతా తెరిచినా.. మళ్లీ పరాజయం మూటగట్టుకుంది. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ వంటి సీనియర్లు ఉన్నప్పటికీ.. అనుభవజ్ఞుడైన బుమ్రా లేకపోవడంతో ముంబై బౌలింగ్ పదును తగ్గింది. పవర్ ప్లేలోనే వికెట్లు తీసి శుభారంభం ఇచ్చే ఈ యార్కర్ కింగ్ రాకతో ముంబై టీమ్ మరింత పటిష్టంగా మారనుంది.

# స్పోర్ట్స్

## సన్‌రైజర్స్ బ్యాటింగ్..
## గుజరాత్ బౌలర్ల
## భరతం పడతారా..?




ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక మ్యాచ్‌కు సిద్ధమైంది. హ్యాట్రిక్ ఓటములతో నిరాశపరిచిన కమిన్స్ సేన.. సొంత మైదానంలో గుజరాత్ టైటన్స్‌తో తలపడుతోంది. టాస్ గెలిచిన గుజరాత్ సారథి శుభ్‌మన్ గిల్ బౌలింగ్ తీసుకున్నాడు. ఈ గేమ్ కోసం ఇరుజట్లు రెండు మార్పులు చేశాయి. వాషింగ్టన్ సుందర్ గుజరాత్ టీమ్‌లోకి రాగా.. హర్షల్ పటేల్ స్థానంలో జయదేవ్ ఉనాద్కాట్‌ను తీసుకుంది హైదరాబాద్. ఈమ్యాచ్‌లో అయినా టాపార్డర్ విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాలని.. మళ్లీ గెలుపు బాట పట్టాలని భావిస్తోంది హెస్ఆర్‌హెచ్. అయితే.. ఉప్పల్ స్టేడియంలో ఇరుజట్లకు ఇదే తొలి మ్యాచ్. కానీ, గత మూడు మ్యాచుల్లో హైదరాబాద్‌పై గుజరాత్‌దే పైచేయి. దాంతో, ఈసారి ఏం జరుగనుంది? అని అభిమానుల్లో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హైదరాబాద్ తుది జట్టు : ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్(వికెట్ కీపర్), అనికేత్ వర్మ, కమిందు మెండిస్, ప్యాట్ కమిన్స్(కెప్టెన్), జీషన్ అన్సారీ, జయదేవ్ ఉనాద్కాట్, షమీ. గుజరాత్ తుది జట్టు : సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), జోస్ బట్లర్(వికెట్ కీపర్), రాహుల్ తెవాటియా, షారుక్ ఖాన్, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సాయి కిశోర్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ.





## కాబోయే భార్యతో అక్కినేని అఖిల్.. పెళ్లి కళ వచ్చేసిందా?

టాలీవుడ్‌లో అక్కినేని హీరో అఖిల్ ఏజెంట్ మూవీ తర్వాత ఎలాంటి ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయలేదు. 2023లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇటీవలే ఓటీటీలోకి వచ్చేసింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో ఓటీటీ రిలీజ్ కూడా ఆలస్యమైంది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించారు. అఖిల్ ప్రస్తుతం ఎలాంటి ప్రాజెక్ట్ ప్రకటించకపోవడంతో ఫ్యాన్స్ కాస్తా నిరాశకు గురవుతున్నారు. అయితే త్వరలోనే అఖిల్ బర్త్ డే సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేయనున్నట్లు నిర్మాత నాగవంశీ ఇప్పటికే ట్విటర్ ద్వారా హింట్ ఇచ్చాడు. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే.. అఖిల్ త్వరలోనే వివాహబంధంలోకి అడుగు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తన ప్రియురాలు జైనాబ్ రావ్‌జీతో ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నారు. ఈ ఏడాది మార్చిలోనే పెళ్లి పీటలెక్కుతారని టాక్ వినిపించింది. కానీ అలా జరగలేదు. దీంతో మరోసారి టాలీవుడ్‌లో అఖిల్ పెళ్లి ఎప్పుడనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో త్వరలోనే పెళ్లి చేసుకోబోయే అఖిల్, జైనాబ్ జంటగా కనిపించారు. హైదరాబాద్ విమానాశ్రయంలో ఒకరి చేయి ఒకరు పట్టుకుని సందడి చేశారు. ఇది చూసిన నెటిజన్స్.. చూడ ముచ్చటగా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే వీరి పెళ్లి పనులతో బిజీగా ఉన్నారేమో అంటూ పోస్టులు పెడుతున్నారు. వీరిద్దరు జంటగా వెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అఖిల్ పెళ్లిపై చర్చ మొదలైంది. అయితే ఈనెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో సెలబ్రేట్ చేసుకునేందుకు వెళ్లారా? అని మరికొందరు చర్చించుకుంటున్నారు.

## పాండ్య రూమర్ గర్ల్‌ఫ్రెండ్ జాస్మినె వలియా అదిరిపోయే ఫోటోలు



## వయసు మర్చిపోయి 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణమా? హీరోయిన్ రిప్లై ఇదే!



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హృదయపూర్వం. ఫిబ్రవరిలో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ఇందులో మాళవికా మోహనన్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల ఆమె సెట్‌లో దిగిన పలు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. మోహన్‌లాల్‌తో కలిసి చిరునవ్వులు చిందిస్తున్న ఫోటో కూడా ఉంది. హృదయపూర్వం ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. ఒక సినిమా కంప్లీట్ చేసుకుని మరో సినిమా చేస్తున్నప్పుడు కొత్తగా ఫ్రెండ్స్ అవుతారు. లేదంటే మంచి సహనటుల్లా ఉంటారు. కానీ కొన్నిసార్లు మాత్రమే అంతా ఒకే కుటుంబంలా అనిపిస్తుంది. ఈ సినిమా సెట్‌లో నాకు అలాగే అనిపించింది. నాకెంత సంతోషంగా ఉందో! మోహన్‌లాల్ సర్, సత్యన్ సర్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఇలాంటి గొప్పవారితో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని రాసుకొచ్చింది. ఇది చూసిన ఓ వ్యక్తి వీరిని తప్పుపడుతూ కామెంట్ చేశాడు. 65 ఏళ్ల ముసలాయన.. 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణం.. ఈ ముసలి హీరోలు వారి వయసుకు సంబంధం లేని పాత్రల్ని పోషించేందుకు ఎందుకంత ఆసక్తి చూపిస్తారో అర్థం కాదు అని రాసుకొచ్చాడు. దీనికి మాళవిక స్పందిస్తూ.. సినిమాలో అతడు నన్ను ప్రేమిస్తాడని నీకెవరు చెప్పారు? నీకు నువ్వే కథలు అల్లేసుకుని ఏది పడితే అది మాట్లాడకు. నువ్వేదో ఊహించుకుని అవతలివారిని నిందించకు అని ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. ఈ కామెంట్స్‌ను తర్వాత డిలీట్ చేసినట్లు తెలుస్తోంది.



## విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ ప్రాజెక్ట్‌లో టబు..!

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు పోకిరి, దేశముదురు, అమ్మనాన్న ఓ తమిళ అమ్మాయి వంటి బ్లాక్ బస్టర్‌లతో పాటు ఇండస్ట్రీ హిట్‌లను అందించిన పూరి ప్రస్తుతం సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలోనే విజయ్‌తో చేతులు కలిపాడు. 'పూరి కనెక్ట్స్' ఈ సినిమాను నిర్మించనుండగా.. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టబుకి నెగటివ్ షేడ్స్ ఉన్న కీలక పాత్రను పూరి ఆఫర్ చేసినట్లు సమాచారం. దీనిపై టబు కూడా ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అనీల్ రావిపూడికి అలాంటి ఫోబియా ఉందా.. చచ్చిపోతానేమోనని భయం

రాజమౌళి తర్వాత టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు అనీల్ రావిపూడి. ఇప్పటి వరకు ఆయన తీసిన సినిమాలలో ఒక్క ఫ్లాప్ లేదు. సంవత్సరాలు కాకుండా రోజులలోనే చిత్ర షూటింగ్ పూర్తి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. అనీల్ రావిపూడి అంటే కామెడీ చిత్రాలకి కేరాఫ్ అడ్రెస్ అన్నట్టు మారింది. జనాల పల్స్‌ని పట్టిన అనీల్ నేటి సమాజంలో జరుగుతున్న పరిస్థితులు ఆధారంగా సినిమాలు తెరకెక్కించి మంచి హిట్స్ అందుకుంటున్నాడు. చివరిగా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో పెద్ద హిట్ కొట్టాడు. ప్రస్తుతం చిరంజీవి మూవీకి సంబంధించిన పనులతో బిజీగా ఉన్నాడు. ఇటీవలే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ మే తర్వాత సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఇప్పుడు అనీల్ రావిపూడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తుంది. అనిల్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఫ్లైట్ ఫోబియా ఉందని , . విమానం ఎక్కినప్పుడల్లా అది కూలిపోయి చచ్చిపోతాననే భయం తీవ్రస్థాయిలో ఉండేదని చెప్పారు. విమానం గాల్లోకి ఎగిరిన తర్వాత ఆకాశంలో ఉండే గాలి వేగానికి విమానం ఎక్కడ సముద్రంలో కూలిపోతుందో లేదంటే గాల్లోనే ఎక్కడ క్రాష్ అవుతుందో అని భయపడేవాడట. ఆ కారణంగా కొన్నిసార్లు ఫ్లైట్ ఎక్కకపోయేవాడట. తొలిసారిగా 2009లో ఫ్లైట్‌లో ఆస్ట్రేలియా వెళ్లినట్టు చెప్పిన అనీల్ ఆ తర్వాత చాలా ఏళ్లు అసలు విమానం ఎక్కలేదని చెప్పారు. ఫ్లైట్ ఫోబియాతో అనేక ఇబ్బందులు పడ్డానని కాని చివరికి తనకు తానే ఆ భయాన్ని ఓవర్‌కమ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే ఆ ఫోబియాని పోగొట్టుకునేందుకు గాను ఎక్కువగా పుస్తకాలు చదవడం, అసలు విమానం కూలిపోయేందుకు ఎంత శాతం అవకాశం ఉందని గూగుల్‌లో వెతికేవాడట. అయితే కూలిపోవడంకి అవకాశం 0.9 శాతం మాత్రమే అని తెలుసుకున్నాను. టర్బులెన్స్ వల్ల విమానానికి ఏదైనా ప్రమాదం జరిగితే అది క్రాష్ కాదని తెలుసుకున్నానని, ఆ తర్వా తనకు ధైర్యం వచ్చిందని అన్నారు. భయాన్ని పోగొట్టుకునేందుకు రెగ్యులర్‌గా ఫ్లైట్‌లలో ప్రయాణించినట్లు చెప్పుకొచ్చారు. కొన్నిరోజులైతే ఉదయం ఒక విమానం, సాయంత్రం ఒక విమానంలో ట్రావెల్ చేసినట్లు తెలిపారు. అలా నెమ్మదిగా ఆ ఫోబియాని అధిగమించి ఇప్పుడు హ్యాపీగా విమానం ఎక్కుతున్నట్లు దర్శకుడు అనిల్ చెప్పారు



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com